ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -45 పేజీలు - 08 వెల - 06/- మంగళవారం 27 మే 2025

## 1000 దాటిన కరోనా కేసులు...

### ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ కీలక సూచనలు

దేశంలో మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు
కొత్త వేరియంట్లపై భయం వద్దన్న ఐసీఎంఆర్ డీజీ
క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి




2లో

## ఈసారి ముందుగానే నైరుతి

ఏపీలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు: ఏపీఎస్డీఎంఏ అధికారిక ప్రకటన
మే 24నే కేరళను తాకిన వైనం
ఏపీలోనూ ముందుగానే ఎంట్రీ



2లో

## మాజీ మంత్రి కాకాణికి 14 రోజుల రిమాండ్

అక్రమ మైనింగ్ కేసులో కాకాణికి రిమాండ్
రిమాండ్ విధించిన వెంకటగిరి కోర్టు
కాకాణిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



# భారత్‌తో శత్రుత్వమే పాక్ ఏకైక లక్ష్యం

### కొత్త లోకోమోటివ్ ప్లాంట్, రైళ్లను జాతికి అంకితం చేసిన మోదీ

పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని స్పష్టీకరణ
పహల్గామ్ దాడి తర్వాత 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైందని వెల్లడి
దహోద్‌లో రూ.24,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం



2లో

## గోదావరిలో 8 మంది యువకులు గల్లంతు

చంద్రబాబు, పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి
శుభకార్యానికి హాజరై స్నానానికి వెళ్లగా ఘటన
కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందినవారిగా గుర్తింపు
ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు చర్యలు
జిల్లా కలెక్టర్ తో మాట్లాడిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



ముమ్మిడివరంమే 26(రిపబ్లిక్ న్యూస్)
కోనసీమ జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరి నదిలో స్నానానికి దిగిన ఎనిమిది మంది యువకులు గల్లంతయ్యారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.
వివరాల్లోకి వెళితే, కె.గంగవరం మండలం శురుల్లంక గ్రామంలో జరిగిన ఒక శుభకార్యానికి పలువురు యువకులు హాజరయ్యారు. వీరిలో 11 మంది సరదాగా స్నానం చేసేందుకు సమీపంలోని కమినిలంక వద్ద గోదావరి నదిలోకి దిగారు. అయితే,మిగతాది 2లో...

## మంత్రివర్గ విస్తరణకు రాహుల్ ఓకే



త్వరలోనే పిసిసి కార్యవర్గ కూర్పు
పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

న్యూఢిల్లీ,మే 26(రిపబ్లిక్ న్యూస్)
ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ- అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. మిగతాది 2లో...

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు



ఫార్ములా ఈ కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశం
ఈ నెల 28న విచారణకు రావాలని నోటీసులో వెల్లడి
ప్రస్తుతం యూకే, అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్
తిరిగి వచ్చాక విచారణకు హాజరవుతానని సమాధానం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నోటీసులు జారీ చేశారు. గతంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణ నిమిత్తం ఈ నోటీసులు పంపించారు.ఫార్ములా ఈ కేసు దర్యాప్తులో భాగంగా కేటీఆర్‌ను విచారించాలని ఏసీబీ అధికారులు నిర్ణయించారు.మిగతాది 2లో...

# కడప మహానాడుకు సర్వం సిద్ధం






### జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభం
### తొలిరోజు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగం

కడప, మే 26(రిపబ్లిక్ న్యూస్)
రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం... కార్యకర్తలకు పెద్దపీట వేయడంతోమిగతాది 2లో...

## జమిలీ సాధ్యమే

### వన్ నేషన్ - వన్ ఎలక్షన్ సదస్సులో పవన్ ఉద్ఘాటన

- తమిళనాడులో కూటమి తరుపున ఎన్నికల ప్రచారం చేస్తా పవన్ కల్యాణ్
- ఈసారి ఎన్నికల్లో అక్కడ బిజెపి కూటమిదే అధికారం
- ప్రతిసారి ఎన్నికలతో ప్రజా ధనం వృధా
- కొత్తగా పార్టీ పెట్టిన హీరో విజయ్ కు అభినందనలు



2లో

# గోదావరిలో ఎనిమిది మంది గల్లంతు...

(మొదటి పేజీ తరువాయి)

వారు దిగిన ప్రాంతంలో నది లోతు ఎక్కువగా ఉండటంతో అదుపుతప్పి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. వారిలో ముగ్గురు అతి కష్టం మీద సురక్షితంగా ఒడ్డుకు చేరుకోగా, మిగిలిన ఎనిమిది మంది ఆచూకీ తెలియలేదు.

గల్లంతైన యువకులను కాకినాడ, రామచంద్రపురం, మండపేట ప్రాంతాలకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానిక అధికారులు, గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గజ ఈతగాళ్ల సాయంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు.



**సీఎం, డిప్యూటీ సీఎం దిగ్భ్రాంతి**

ఈ దురదృష్టకర ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే ఆయన కోనసీమ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గల్లంతైన యువకులను రక్షించేందుకు తక్షణమే అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గాలింపు చర్యల పురోగతిని కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కూడా కోనసీమ జిల్లా కలెక్టర్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీని వీలైనంత త్వరగా కనుగొనేందుకు గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గల్లంతైన యువకుల కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. రాత్రి సమయం కావడంతో గాలింపు చర్యలకు కొంత ఆటంకం ఏర్పడినప్పటికీ, అధికారులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.

# జమిలీ సాధ్యమే

## వన్ నేషన్ - వన్ ఎలక్షన్ సదస్సులో పవన్



చెన్నై **మే 26(రిపబ్లిక్ న్యూస్)**

తమిళనాడులో త్వరలో జరిగే ఎన్నికలలో బిజెపి కూటమి విజయం సాధించడం తథ్యమని అన్నారు ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ . తమిళనాడు ఎన్నికల్లో అవసరమైతే ప్రచారం చేస్తానని అంటూ ఎన్డీయే కూటమి గెలుపు కోసం పని చేయడానికి తాను ఎన్నడూ సిద్ధమేనని తేల్చి చెప్పారు..

చెన్నైలో తమిళనాడు రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన వన్ నేషన్ %-% వన్ ఎలక్షన్ వర్క్ షాపులో జనసేన సేనాని పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్, బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జాతీయ కన్వీనర్ అనిల్ ఆంథోనీ, బీజేపీ తమిళనాడు నేతలు అర్జున మూర్తి, చక్రవర్తి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, జమిలిపై



స్టాలిన్ తననిర్ణయాన్ని పునరాలోచించాలని కోరారు..తరచూ ఎన్నికల వల్ల కేంద్రంపై భారం పడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.. సినిమాలువేరు,రాజకీయాలు వేరు అని అంటూ కొత్త పార్టీ పెట్టిన హీరో విజయ్‌కు శుభాకాంక్షతెలిపారు.. ఇక ఈవీఎంలపై వైసీపీకి ఓ విధానం లేదని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు.. 2019లో వైసీపీ గెలిచింది కూడా ఈవీఎంలతోనే అని గుర్తు చేశారు. సనాతన ధర్మంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశమే సనాతన ధర్మ భూమి అని అంటూ మన దేశంలో రామాలయం లేని ఊరు లేదని చెప్పారు.

# భారత్‌తో శత్రుత్వమే పాక్ ఏకైక లక్ష్యం



న్యూఢిల్లీ,**మే 26(రిపబ్లిక్ న్యూస్)**

దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వమేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్‌లోని దహొద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారు. ఇదే పర్యటనలో భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

"విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది... భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది... ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు. "మన సాయుధ బలగాలు బలంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి చెందిన భారతదేశం సాధ్యమవుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలి. ఆ దిశగా మేం పూర్తి అంకితభావంతో, దృఢ నిశ్చయంతో నిరంతరం పనిచేస్తున్నాం" అని ఆయన తెలిపారు.

పహల్గామ్ ఘటనను ప్రస్తావిస్తూ, "మన సోదరీమణుల సిందూరాన్ని ఎవరైనా తుడిచివేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం. అందుకే ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. ఇది మన భారతీయుల సంస్కృతి, మనోభావాలకు నిదర్శనం" అని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు. "మాతృభూమిని, మానవత్వాన్ని కాపాడేందుకు మా తపస్సు, త్యాగానికి ఈ ప్రాంతం నిదర్శనం. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు చేసిన దానికి భారత్ మౌనంగా ఉంటుందా? మోదీ మౌనంగా ఉంటాడా? ఆ ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు. అందుకే, దేశ ప్రజలు నాకు అప్పగించిన ప్రధాన సేవకుడి బాధ్యతను నేను నిర్వర్తించాను" అని ఆయన వివరించారు.

పహల్గామ్‌లో 26 మంది మృతికి కారణమైన భయానక ఘటనను గుర్తుచేసుకుంటూ, "పిల్లల ముందే తండ్రులను కాల్చి చంపారు (పహల్గామ్‌లో). ఆ చిత్రాలు చూస్తే రక్తం మరిగిపోతుంది. ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు, అందుకే మీరు నాకు ప్రధానమంత్రిగా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించాను... భద్రతా బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాను. మన వీరులు దశాబ్దాలుగా ప్రపంచం చూడని విధంగా పనిచేశారు... మేం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించాం. వాటి ఉనికిని ధృవీకరించుకున్నాం. 22 నిమిషాల్లో వాళ్లను మట్టిలో కలిపేశాం" అని ప్రధాని మోదీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# కడప మహానాడుకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా నిలవనుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళి లో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియ జేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు. 11.50 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం టీడీపీ మౌలిక సిద్ధాంతాలపై చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర సాధన, పార్టీ నిర్వహణ, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రూపొందించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. మండల స్థాయిలో మూడు విడతలు ఒకే పదవి చేసిన వారిని అంతకన్నా పెద్ద పదవికి పంపాలన్న నిర్ణయంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. భోజన విరామం తర్వాత ఆరు సూత్రాల్లో మొదటిదైన 'కార్యకర్తే అధినేత' , రెండోదైన



'యువగళం'లో అంశంపై చర్చ జరుగుతుంది. మై టీడీపీ యాప్‌తో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా చర్చిస్తారు. రెండో రోజు బుధవారం ప్రతినిధుల సభతో పాటు- పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళి అర్పించనున్నారు. అనంతరం ఆరు సూత్రాల్లో మూడోదైన 'తెలుగుజాతి- విశ్వఖ్యాతి', నాలుగోదైన 'స్త్రీ శక్తి', ఐదో అంశం 'సామాజిక న్యాయం - పేదల ప్రగతి', చివరిదైన 'అన్నదాతకు అండ'గాపై చర్చించి, తీర్మానాలు చేస్తారు. సాయంత్రం 5.30కు పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం, అధ్యక్షుడి ప్రసంగం ఉంటాయి. మూడో రోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు 5 లక్షలమందితో భారీ బహిరంగసభ నిర్వహిస్తారు. ఇదిలావుంటే ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో మహానాడు పనులకు అంతరాయం ఏర్పడింది.

ప్రాంగణమంతా బురదమయంగా మారింది. వేదిక వద్దకు నీరు వచ్చింది. వర్షం ఆగిపోయిన వెంటనే పనులు చేపట్టాలని మంత్రి నిమ్మల ఆదేశించారు. మహానాడు వేదిక దాదాపు పూర్తయింది. సువిశాల మైదానంలో తొలి రెండురోజులు ప్రతినిధుల సభ, చివరిరోజు బహిరంగ సభ, భోజనశాల, ముఖ్యమంత్రి సభ, ఆయన క్యాంపు కార్యాలయం ఇలా అన్నింటినీ సిద్ధం చేశారు. ప్రతినిధుల సభా వేదికపై దాదాపు 450 మంది కూర్చొనే విధంగా 164 అడుగుల వెడల్పున, 510 అడుగుల పొడవుతో నిర్మించారు. కింద 25వేల మంది కూర్చుని చర్చించేలా ఏర్పాట్లు- చేశారు. ఇప్పటికే పలువురు మంత్రులు కడప చేరుకున్నారు.



# ఈసారి ముందుగానే నైరుతి

న్యూఢిల్లీ,**మే 26(రిపబ్లిక్ న్యూస్)**

వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలకు చల్లని కబురు అందింది. నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది ముందుగానే దేశంలోకి ప్రవేశించి, కేరళ అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో కూడా అడుగుపెట్టాయి. రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలోకి సోమవారం ప్రవేశించడంతో వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతుల్లో ఆశలు చిగురించాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అధికారికంగా ప్రకటించింది.ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణ సమయం కంటే ఎనిమిది రోజుల ముందుగా, మే 24వ తేదీనే కేరళ తీరాన్ని తాకాయి. గతంలో 2009వ సంవత్సరం మే 23న సాధారణం కంటే ముందుగానే రుతుపవనాలు కేరళను పలకరించినట్లు వాతావరణ శాఖ నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 16 సంవత్సరాల తర్వాత రుతుపవనాలు మరోసారి ముందుగా పలకరించాయి.ఇవి సోమవారం నాటికి రాయలసీమ ప్రాంతమంతటా విస్తరించాయి. శ్రీ సత్యసాయి జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇవి ప్రవేశించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో, రాబోయే కొద్ది రోజుల్లో రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరించే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.రుతుపవనాల రాకతో రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వాతావరణం చల్లబడింది. రైతులు ఖరీఫ్ సాగు పనులకు సిద్ధమవుతున్నారు. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలు నిండుతాయని, వ్యవసాయానికి, తాగునీటికి ఇబ్బందులు తొలగిపోతాయని ప్రజలు ఆశిస్తున్నారు. అధికారులు కూడా రుతుపవనాల కదలికలను నిశితంగా పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారు.

# మాజీ మంత్రి కాకాణికి 14 రోజుల రిమాండ్

## అక్రమ మైనింగ్ కేసులో కాకాణికి రిమాండ్

క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ ఆరోపణల కేసులో అరెస్టయిన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి నెల్లూరు జిల్లా వెంకటగిరి కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది.

నెల్లూరు జిల్లా పరిధిలోని పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పలు తీవ్రమైన అభియోగాలు నమోదయ్యాయి. క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమంగా తవ్వడం, దాన్ని అక్రమంగా రవాణా చేయడం, నిబంధనలకు వ్యతిరేకంగా పేలుడు పదార్థాలు ఉపయోగించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, ఈ అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించిన స్థానిక గిరిజనులను బెదిరించారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ కేసులో కాకాణిని ఏ4గా పోలీసులు పేర్కొన్నారు. కోర్టు రిమాండ్ విధించడంతో ఆయన్ను జైలుకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.

కాకాణి గోవర్ధన్‌రెడ్డిని బెంగళూరులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిన్న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఈ ఉదయం ఆయన్ను నెల్లూరులోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం నుంచి భారీ భద్రతా ఏర్పాట్ల నడుమ వెంకటగిరి కోర్టుకు తరలించారు. మొత్తం తొమ్మిది పోలీసు వాహనాల కాన్వాయ్‌తో, ప్రత్యేక పోలీసు బలగాల పహారాలో ఆయనను వెంకటగిరికి తీసుకొచ్చి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయమూర్తి, కాకాణికి జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ ఆదేశాలు ఇచ్చారు.

# 1000 దాటిన కరోనా కేసులు...

న్యూఢిల్లీ,**మే 26(రిపబ్లిక్ న్యూస్)**

భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు.ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈరోజు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా మొత్తం 1,009 క్రియాశీల కొవిడ్ కేసులు ఉన్నాయి. గత వారం వ్యవధిలో కొత్తగా 750 మందికి కరోనా సోకినట్లు వెల్లడించింది.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో, ఈ నెల 28వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులో స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుతం కేటీఆర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం యూకే, అమెరికాలో ఉన్నారు.

ఈ నేపథ్యంలో, ఏసీబీ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. తాను విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన వెంటనే విచారణకు హాజరవుతానని ఆయన ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చారు.

రాజకీయ వేధింపుల్లో భాగంగానే తనకు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని అన్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చిందని, అందుకే ఆయన కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని తెలిపారు. నోటీసులపై ఏసీబీకి లిఖితపూర్వక సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు.

# మంత్రివర్గ విస్తరణకు రాహుల్ ఓకే

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు- తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటు-ంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించాడు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ- ఆధ్వర్యంలో.. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలను పిలిచి సమావేశం నిర్వహించారు.. అయితే, మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు అని ఆరోపించారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.

## కర్నూల్ నగరంలో చిన్న పిల్లల బాలుర బీసీ ఎస్సీ హాస్టల్ లను పునః ప్రారంభించాలి : ఏఐఎస్ఎఫ్




**కర్నూలు ప్రతినిధి మే 26 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లా హెడ్ క్వార్టర్ లోనే బాలురు చదువుకునేందుకు వసతి గృహాలను లేకపోవడం సిగ్గుచేటు ,కర్నూలు నగరంలో చిన్న పిల్లలు చదువుకునేకి ఒకటి నుండి పది వరకు ఎస్సీ, బీసీ,బాలుర వసతి గృహాలను తిరిగి ప్రారంభించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ కర్నూలు నగరంలో చిన్న పిల్లలు చదువుకునేందుకు ఒక్క హాస్టల్ కూడా లేకపోవడం చాలా బాధాకరమైనటువంటి విషయమని గతంలో బీకాంప్లో బిసి డిఎన్టి ఎస్సి హాస్టల్లో ఉండేవని జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ అధికారులు అక్కడ రూములు సరిగా లేవని బయట రూములు తీసుకొని మరలా వసతి గృహాన్ని త్వరలో ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా కనీసం ఏ రూము వెతకకుండా విద్యార్థులని వదిలేసారని చాలామంది విద్యార్థులు వసతి గృహాలు ఉన్నాయని చెప్పేసి గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వస్తా ఉన్నారని కానీ నగరంలో వసతి గృహాలు లేనందువలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఒకటి నుండి పది వరకు బాలుర విద్యార్థులకు వసతి గృహాలు ప్రారంభిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని వసతి గృహాలు లేనందువలన పాఠశాలల్లో కూడా విద్యార్థుల సంఖ్య తగ్గుతావుస్తూ ఉందని ఇప్పటికైనా జిల్లా అధికారులు పేద మధ్యతరగతి విద్యార్థుల మీద ఏ మాత్రం ప్రేమ ఉన్న తక్షణమే ఒకటి నుండి పది వరకు వసతి గృహాలను ఏర్పాటు చేయాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్ గా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని సంక్షేమ భవన్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి %ష%.అశోక్, నగర నాయకులు మల్లేష్, రాజు,విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## -పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి - 21వ వార్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**కర్నూలు ప్రతినిధి మే 26 (రిపబ్లిక్ న్యూస్)** నగర పరిధిలో నూతన కాలనీలు అధికంగా ఉండే కల్లూరు వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి అన్నారు. సోమవారం 21వ వార్డు ఎన్జీవో కాలనీ, ఎఫ్‌సిఐ కాలనీ-2 నందు రూ.48.32 లక్షలతో సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్లూరు 16 వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు అడిగిన వెంటనే రూ.50 కోట్లు కేటాయించి, కర్నూలుపై తనకున్న ప్రేమను ముఖ్యమంత్రి చంద్రబాబు చూపారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కల్లూరు వార్డుల్లో మౌలిక వసతుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.కమిషనర్ మాట్లాడుతూ.. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రత్యేక దృష్టి సారించామని, ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని వెల్లడించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా, నిర్దిష్ట గడువులోగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమం ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈ నరేష్, ఏఈ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు ను విజయవంతం చేయండి -మండల అధ్యక్షులు గోవింద్ రెడ్డి



**ఓర్వకల్ రిపబ్లిక్ న్యూస్ :**మే 27 28 29 కడపలో జరిగే మహానాడుకు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని టిడిపి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి బీసీ సెల్ నాయకులు బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడపలో జరిగే మహానాడుకు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది

## కడపలో జరిగే తెలుగు తమ్ముళ్ల పండుగ(మహానాడు)కు ప్రతి కార్యకర్త హాజరు కావాలి

### :-మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘువేంద్ర రెడ్డి



**మంత్రాలయం మే 27(రిపబ్లిక్ న్యూస్):-** ఆంధ్రప్రదేశ్ లో మూడు రోజుల పాటు కడపలో ఈనెల 27, 28,29 తేదీలలో జరిగే మహానాడు సభ ను తెలుగు తమ్ముళ్లు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,కుటుంబ సభ్యులకు పండుగ అయినటువంటి మహానాడు కడప గడ్డమీద జరగబోతోంది.కావున మన మంత్రాలయం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు, నందమూరి వీరాభిమానులు, వేలాదిగా మందిగా తరలి వచ్చి జయప్రదం చేయవలసిందిగా మంత్రాలయం నియోజకవర్గం తెదేపా బాధ్యుడు ఎన్. రాఘువేంద్ర రెడ్డి కోరడమైనది.

## టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు




**హొళగుంద :: ప్రతినిధి మే 26 (రిపబ్లిక్ న్యూస్)** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శాశ్వత సభ్యత్వం చేసుకున్న రైస్ మిల్ మురళి కు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్కారెడ్డి చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కిట్ అందించడం జరిగింది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహానాడుకు ప్రత్యేక ఎంట్రీపాస్ ను అందించడం జరిగింది.

## కాకినాడకు చెందిన జ్యోతి కిరణ్ కు డాక్టరేట్



**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 26, (రిపబ్లిక్ న్యూస్ )** కాకినాడ నగరానికి చెందిన టి.త్రితవ జ్యోతి కిరణ్ కు డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం యూనివర్సిటీ ఇండోర్ మధ్యప్రదేశ్ నుంచి డాక్టరేట్ లభించింది. ఈమె ప్రస్తుతం కాకినాడ ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఎంఎస్ఎన్ పీజీ సెంటర్ లో అసిస్టెంట్ ప్రొపెషర్ గా పని చేస్తున్నారు. కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్, ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో డీప్ లెర్నింగ్ మోడల్స్ పై ఆప్టిమైజేషన్ టైటిల్ పై జ్యోతి ఈ డాక్టరేట్ ను సాధించారు.ఇటీవల యూనివర్సిటీలో జరిగిన డాక్టరేట్ ప్రధానం కార్యక్రమంలో వీసీ డాక్టర్ దీపికా పఠక్, ప్రో వీసీ డాక్టర్ రాజీవ్ జీ విశ్వ కర్మ, రిజిస్ట్రార్ సందీప్ గుప్తా, డైరెక్టర్ ఆప్ రీసెర్చ్ డాక్టర్ సంతోష్ పవార్, గైడ్ సూపర్ వైజర్ ప్రమోద్ పాండురంగ్ జాదవ్ తదితరుల చేతుల మీదుగా ఈ డాక్టరేట్ ను అందుకున్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 101 ఫిర్యాదులు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 26):**కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి.

హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ చెందిన శిరీష, భాను రాథోడ్ లు రూ.3 లక్షలు తీసుకొని నకిలీ ఆఫర్ లెటర్ ఇచ్చి మోసం చేశారని కర్నూలు గణేష్ నగర్ చెందిన జమున ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ%శీ% లేదా రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెప్పి కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన సురేష్ రూ . 6 లక్షలు తీసుకొని మోసం చేశాని ఇంతవరకు జాబ్ ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వలేదని కర్నూలు , బాలాజీ నగర్ కు చెందిన నివేదిత ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు నా వివరాలు సేకరించి నా పేరు మీదుగా అసభ్య పదజాలంతో ఉత్తరాలు( ఫేక్ లెటర్స్ ) పంపుతున్నారని, వివిధ అడ్రస్సుల పేర్లతో ఉత్తరాలను రిజిస్టర్ పోస్ట్ కూడా చేస్తున్నారని గుర్తుతెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కర్నూల్ , మద్దూర్ నగర్ కి చెందిన నగేష్ ఫిర్యాదు చేశారు.మా పై ఉన్న కేసులు కొట్టి వేసినా కూడా, పొలాలను వ్యవసాయం చేసుకొనివ్వకుండా అడ్డుపడుతున్నారని , కొంతమంది వ్యక్తులు వచ్చి దుర్భాషలాడుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామంలోనికి రానివ్వడం లేదని మంత్రాలయం మండలం, తిమ్మాపురం గ్రామానికి చెందిన సుధాకర్, సుదర్శన్ , నర్సప్పలు ఫిర్యాదు చేశారు నాకు ఒకటే కుమారుడు. మద్యం సేవించేందుకు ప్రతి రోజూ డబ్బులు ఇవ్వాలని తల్లి అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టి, ఇంట్లో ఉన్న వస్తువులు పగలగొట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూల్ పాతబస్తీకి చెందిన విజయలక్ష్మి ఫిర్యాదు చేశారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూల్ డిఎస్పి తో పాటు డి సి ఆర్ బి సిఐ గుణ శేఖర్ బాబు , స్పెషల్ బ్రాంచ్ సిఐలు కేశవరెడ్డి, తేజ మూర్తి ఉన్నారు.

## రేషన్ డీలర్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణి







**హొళగుంద : ప్రతినిధి మే 26 (రిపబ్లిక్ న్యూస్)** తాసిల్దార్ నిజాముద్దీన్ మాట్లాడుతూ వచ్చేనెల 1 వ తేది నుండి 15 వ తేది వరకు రేషన్ డీలర్ల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణి చేయాలి ఉదయం 8 గంటల నుండి రెండు గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు పంపిణీ చేయాలి డీలర్లు స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలి తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలి గుంపులు గుంపులుగా కాకుండా ఒక క్రమ పద్ధతులు పంపిణీ చేయాలి ఇలాంటి అదనపు డబ్బులు వసూలు చేయరాదు అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ నిజాముద్దీన్ తెలిపారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలను ప్రోత్సహిస్తూ జాతీయ పురస్కారాలు అందజేత




**కర్నూలు ప్రతినిధి మే 26 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు బెండ్ఎస్ఆర్కేఎల్ కళా సంస్కృతిక సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ నాగేష్ కురువ ఆధ్వర్యంలో కర్నూలు అబ్దుల్ ఖాన్ ఎస్టేట్. స్కంద బిజీనెస్ హబ్ రౌడీ పిల్ల ఆఫీస్ నందు. మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి మరియు డాక్టర్ బాబా అంబేద్కర్ జయంతి 134వ. జాతీయ వేడుకల్లో. అన్ని రంగాలను ప్రోత్సహిస్తూ జాతీయ పురస్కారం. అందుకున్న వారు రిటైర్డ్ తాసిల్దార్. సైదు రోషన్ పల్లి . కవి రచయిత. పార్వతయ్య ప్రజా సేవ బ్లడ్ అధ్యక్షులు డాక్టర్ నాగేష్ కురువ కె ఆర్ పి ఫౌండేషన్. అధ్యక్షులు. హనీ.వర్షా రెడ్డి ట్రెజర్ రాజు జాయింట్ సెక్రెటరీ సురేష్. బి ఈ ఎన్ డి ఎస్ ఆర్ కే ఎల్ కళా సంస్కృతిక సేవ సంస్థ కమిటీ సభ్యులు. ఆర్ఎంపీ డాక్టర్ రమేష్ బహుజన సేవ సమితి. అధ్యక్షులు. కాసు పోగు ఏసన్న . దేవరాజు. మా సిరి సేవ సమితి. అధ్యక్షురాలు గొందిపర్ల మాలతి . అందరికీ బి ఈ ఎన్ డి ఎస్ ఆర్ కే ఎల్ సంస్కృతిక కళ సేవా సంస్థ అధ్యక్షులు. డాక్టర్ నాగేష్ కురువ . జాతీయ పురస్కారం అవార్డు అందించి. చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ కళాకారుడు. రిటైర్డ్ తాసిల్దార్ సైద్ రోషన్ వల్లి . కవి రచయిత కళాకారుడు రచయిత కవి. పార్వతయ్య కె ఆర్ పి ఫౌండేషన్ హనీ వర్ష రెడ్డి . రాజు సెక్రటరీ సురేష్ . బహుజన సేవా సమితి అధ్యక్షులు కాసేపు ఏసన్న దేవరాజు బి ఈ ఎన్ డి ఎస్ ఆర్ కె ఎల్ కళా సంస్కృతిక సేవ సంస్థ ఆర్ఎంపీ డాక్టర్ రమేష్ . మా సిరి సేవా సమితి అధ్యక్షురాలు గొందిపర్ల మాలతి కళాకారులు సేవా సంస్థలు. విద్య వైద్యం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగినది డేటు 26 0 5 2025 సోమవారము 11 గంటలకు.

## పాణ్యం లో గల సర్వ్ నెంబర్,1200 జూరవాగు కబ్జా




**పాణ్యం, ప్రతినిధి, మే,26, ప్రజారిపబ్లిక్ న్యూస్:** స్థానిక మండలం లోని విజయనికేతన్ స్కూల్ వెనుక భాగాన వాగు స్థలం కబ్జాకు గురి అయినట్లు ఏఐఎఫ్ బి,నాయకుడు, వెంకటాద్రి విలేకరులతో మాట్లాడరు పాణ్యంమండలంలో గల ఒక ప్రైవేటు విద్యాలయం విజయానికేతన్ స్కూల్ వెనుక భాగంలో ఉన్నటువంటి ప్రభుత్వానికి చెందిన జుర్రాగు అనే స్థలము ఆక్రమణకు గురి అయినటువంటి సర్వే నెంబర్ 1200. ఈ కాలువ యొక్క విస్తీర్ణం ఆరు ఏకరములు వెడల్పు దాదాపుగా 100,గాను 60, అడుగులు కబ్జాకు గురైనది, దీనివన కాలువ యొక్క విస్తీర్ణం తగ్గి ఎప్పుడైనా ఫ్లడ్స్ వచ్చినపుడు వర్షాలు ఎక్కువగా కురిసిన విశాలంగా పారె నీరు ఒక్కసారిగా మరొకరి పొలాలలోకి ఫోర్స్ గా నీరు ప్రవహించటం వలన భూమి కోతకు గురి అయి పంట కుడా నష్ట పోతున్నాము.అని రైతులు ఆందోళన చెందుతున్నారు.వీరు ఆర్థికంగా రాజకీయంగా బలవంతులు కాబట్టి వారిని ఎదుర్కోవటానికి ఎవరు సాహసం చేయలేక పోతున్నారు.కాబట్టి శ్రీయుత తహసీల్దార్ గారు రైతులను ఈ కార్పొరేట్ వ్యవస్థ నుండి కాపాడండి.జిల్లా సర్వేయర్ తో సర్వే చేయించి తగిన చర్యలు తీసుకోండి. కార్యక్రమంలో చిరు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా




**కర్నూలు ప్రతినిధి మే 26(రిపబ్లిక్ న్యూస్)** వాతావరణ శాఖ సూచనల ప్రకారం నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన సందర్భంగా రాగల నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ముఖ్యంగా వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తెలియజేస్తూ నష్టం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిధిలావస్థలో ఉన్న గోడలు, భవనాల వద్ద నిలిచి ఉండరాదని కలెక్టర్ ప్రజలకు సూచించారు.. అలాగే నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న చోట వాగులు, ఏరులు దాటరాదని కలెక్టర్ సూచించారు.

## ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి వ్యక్తికి ప్రమాదం

### బైకు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ కు తీవ్ర గాయాలు



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం అర్బన్ మే 26 :** రెండు రోజుల క్రితం వెడ్డింగ్ ఫోటో షూట్ ప్రోగ్రామ్ కి వెళ్ళి తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి ఫోటోగ్రాఫర్ కు తీవ్ర గాయాలయ్యాయి.ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం బెంగళూర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. నగరంలోని నడిమివంక దగ్గర బైక్ ప్రమాదం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న అనంతపురం డాగురె ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ తరపున గాయపడిన వ్యక్తికి రూ.10000 ఆర్థిక సాయం చేశారు. బెంగళూరులోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫోటోగ్రాఫర్ కి మెరుగైన వైద్యం కోసం మీ వంతు ఎవరయినా ఆర్థిక సహాయం చేయాలనుకునేవారు ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగమోహన్ రెడ్డిని సంప్రదించాలన్నారు.



## టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### -అమిటి సభ్యులు వెంకట శివారెడ్డి



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం క్రీడలు మే 26 :** అమిటీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా నగర డిప్యుటీ మేయర్ కొగటం విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా దేశం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి యుద్ధ భూమిలో వీరమరణం పొందిన మురళి నాయక్ చిత్ర పటానికి కొగటం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ని డిప్యూటి మేయర్ కొగటం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటి మేయర్ కొగటం మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ స్మారకార్థం ఓపెన్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడల పై సాధన చేయలన్నారు. అప్పుడే సంపూర్ణారోగ్యం కలుగుతుందని తెలిపారు. కొగటం బ్యాటింగ్ ఆడి టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనార్ధన రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,, బెస్త ప్రతాప్, రాము, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర క్యాంపెయిన్ లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

### - నిత్యం యోగాని జిల్లా ప్రజలు అభ్యసించాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్







**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం ( తాడిపత్రి ) మే 26 :** బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి,లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా రాష్ట్రంలో అనంతపురం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు.యోగా గురువు కార్యక్రమంలో పాల్గొన్న అందరితో ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అందులో భాగంగా పురాతనమైన బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. యోగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని, యోగాంధ్రలో అందరూ భాగసాములై ఆరోగ్యాన్ని బాగా కాపాడుకోవాలన్నారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన గుత్తి కోట, తాడిపత్రి లోని చింతల వెంకట రమణ దేవాలయం, అనంతపురంలోని శిల్పారామంలో కూడా యోగాంధ్రను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.తాడిపత్రి లో యోగేంద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి లకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దైవ దర్శనానికి ఆలయంలోకి వెళ్లిన జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను జిల్లా కలెక్టర్ దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, మున్సిపల్ వైస్ చైర్మన్స్ తలారి అరుణ, షేక్షావలి, ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్డిసి మల్లికార్జునుడు, డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డ్వామా పిడి సలీం భాష, ఎంపీడీవో ఫజిల్, ఈఓఆర్డీ వెంకటేష్, జనసేన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, వివేకానంద యోగ సెంటర్ గురువు వై.ఆంజనేయులు, యోగ సెంటర్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, యోగ గురువు డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా అధికారులు,టీచర్లు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపిలో అభివృద్ధి వైభవం...

## కూటమితో సంక్షేమ ఫలాలు కుదేలు

**లైనింగ్ పనుల ద్వారా రైతులకు తీరని అన్యాయం**

**ఈ నెల 29 నుంచి రిలే నిరాహార దీక్షలు**

**పన్నుల పేరుతో పరిటాల శ్రీరామ్ అక్రమ వసూళ్లు**

**వైసిపి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం రూరల్ :** గత ప్రభుత్వ హయాంలో తాము ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కులమతాలు చూడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని, కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు కుదేలయ్యాయని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నారు. అనంతరం టిడిపి నేతలు హత్యలు, దౌర్జన్యాలు, భూ దోపిడీలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం తోపుదుర్తి గ్రామంలో వైయస్సార్సీపీ నాయకులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా హంద్రీనీవా లైనింగ్ పనుల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల కరాలు బీడు భూములుగా మారుతున్నాయని తెలిపారు.

**పన్నుల పేరుతో పరిటాల శ్రీరామ్ అక్రమ వసూళ్లు**

గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధికి పాటుపడితే.. ప్రస్తుతం పరిటాల సునీత నేతృత్వంలో పరిటాల శ్రీరామ్ పన్నుల పేరిట అక్రమ వసూళ్ళు చేపడుతున్నారన్నారు. గతంలో కక్కలపల్లి టమోటా మార్కెట్ నుంచి లక్షల ఆదాయం పంచాయతీలకు చేకూరిస్తే.. ప్రస్తుతం ఏడాదికి ఐదు కోట్లకు పైగా శ్రీరామ్ పన్నుల పేరుతో దోపిడీకి పాల్పడు తున్నారన్నారు. అంతే కాకుండా కంకర మిషన్ నుంచి అక్రమ వసూళ్లు, అక్రమ మట్టి రవాణా , భూకబ్జాలు, హత్యలు, చేస్తున్నారని మండిపడ్డారు. రూరల్ లో 68 సెంట్లు స్థలంలో 20 ఇళ్లను కూలిస్తే ప్రజలకు అండగా నిలిచి కోర్టుకెళ్లి స్టే తీసుకొస్తే తామే తెచ్చామని తెలిపారు.ఆ స్థలంపై సునీత కన్నేసి ఉన్నారని తెలిపారు. పేరూరు డ్యామ్ కి నీళ్లను తీసుకొని వస్తే డ్యాంలో నీరు నిల్వ ఉండడంతో ఇసుక అమ్ముకోవాదానికి వీలులేకుండా పోతుందని పేరూరు డ్యాంకి నీరు ఇవ్వకుండా ఆపారని తెలిపారు. నియోజకవర్గంలో మూడు హత్యలు జరిగాయని. వందల మందిపై అక్రమ కేసులు బనాయించారని,ఎంతోమంది గాయపడ్డ బాధితులు ఉన్నారని తెలిపారు. ఇదంతా సునీతకు తెలిసే జరిగిందన్నారు.లింగమయ్య హత్య కేసులో 15 మందిని ముద్దాయిలుగా తెలియజేస్తే కేవలం ఇద్దరి మీద మాత్రమే నామమాత్రపు కేసులు నమోదుచేశారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పేరూరు డ్యాంకు నీరు తెచ్చామన్నారు. పీఏబీఆర్ ద్వారా ఆత్మకూరు అనంతపురం రూరల్ కు రూ .68 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఐదు సబ్ స్టేషన్లు తీసుకొచ్చామన్నారు.రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏమాత్రం కూడా సహకరించలేదన్నారు. రాజధాని అమరావతికి దాదాపుగా రూ 2 లక్షల కోట్ల ఖర్చు చేయాలని ఉన్నా ఇప్పటికే ఒకటిన్నర లక్షన్నర కోట్ల రూపాయల అప్పులుగా తెచ్చాడు. తెచ్చిన లక్షన్నర కోట్ల రూపాయలలో కనీసం 17 వేల కోట్ల రూపాయల 10 శాతం కూడా రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు కోసం ఆయన వినియోగించేటువంటి పరిస్థితి కనపడలేదన్నారు. అనంతరం రాయలసీమ జిల్లాలకు 40 టిఎంసిల హంద్రీనీవా ప్రాజెక్టును దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొస్తే దాన్ని జగన్మోహన్ రెడ్డి 83 టీఎంసీలకు పెంచే విధంగా పనులు ప్రారంభించడం జరిగిందన్నారు ఈ రోజు మళ్లీ చంద్రబాబు నాయుడు వచ్చి 40 టీఎంసీలకే హంద్రీనీవాని పరిమితం చేస్తానన్నాడు. మనమందరం గమనిస్తాఉంటే రాయలసీమ పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని ఈ రోజు మనమందరం గమనించవచ్చన్నారు. కొత్తగా గత ప్రభుత్వంలో గండికోట నుంచి హంద్రీనీవా చివరి జిల్లాలైన కడప చిత్తూరు జిల్లాలకు 20 టిఎంసి లతో ఒక ప్రాజెక్టును తీసుకొచ్చి దాదాపుగా సగం పనులు పూర్తి చేశారు ఇప్పటికే రూ.2000 కోట్ల రూపాయల ఖర్చు పెట్టారు.శ్రీశైలం డ్యాం నుంచి జీడిపల్లి వరకు మొదటి దశను 6300 క్యూ సెక్కులకు వెడల్పు చేస్తూ మరొక 23 టీఎంసీలు అదనంగా చచ్చేటువంటి ప్రయత్నాలు మొదలుపెట్టారు చంద్రబాబు ఆ పనులు కూడా ఆపేశారు. అందువల్ల ఆ 43 టీఎంసీలను నీటిని మనం నష్టపోతుట్లే. దీనికి నిరసనగా నియోజకవర్గంలో రైతులతో రిలే నిరాహార దీక్షాకార్యక్రమం చేపడతామన్నారు. రైతులకు పిల్ల కాలువల నిర్మాణం ద్వారా దాదాపు లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉన్న 100 కిలోమీటర్ల పిల్ల కాలవల నిర్మాణం చేయకపోయినా భూమిలోకి సగం నీళ్లు ఇంకిపోయే పరిస్థితి ఉంది కాబట్టి కాలువ నుంచి బోర్లు వేసుకొని రైతులు బతుకుతున్నారు. ఇప్పుడు ఆ అవకాశం కూడా లేకుండా కాలువను కాంక్రీట్ లైనింగ్ వేస్తూ చుక్క నీరు భూములో కి ఇంకిపోయే పరిస్థితి లేకుండా రైతుల పొట్ట కొడుతున్నారు. దాదాపుగా రెండు లక్షల ఎకరాలు హిందూపూర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో దాదాపుగా 5 లక్షల ఎకరాలు బీడు భూములుగా మరే పరిస్థితి నెలకొందన్నారు.దీనికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా రిలే నిరాహార దీక్ష్య కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**నిస్వార్థ రాజకీయాలకు స్పూర్తి మీరు**

**నమ్మిన సిద్ధాంతాలకు ఊపిరి పోసే నైజం మీది**

**గౌస్ పీరా జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు**



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం అర్బన్ మే 26 :** ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు గౌస్ పీరా ఆధ్వర్యంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించి వారిని సన్మానించడం జరిగిందన్నారు. మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరో హించాలని అల్లాని మనస్పూర్తిగా కోరానన్నారు. మైనార్టీ ఉపాధ్యక్షులు మత పెద్దలు ముస్లిం సోదరులతో కలిసి ప్రభాకర్ చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నమ్మిన వారి కోసం అండగా నిలిచే మీ నైజం మాకు ఆదర్శమని ప్రజాసేవ కోసం మీరు పడే తపన మాకు నిత్యం స్పూర్తిని కలిగిస్తోందన్నారు.నమ్మిన సిద్ధాంతాలకు ఊపిరి పోసే నైజం మీదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నబి రసూల్, అజీజ్ , దూదేకుల రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పూర్తి పై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం, మే 26 :**ఉపాధి హామీ కింద చేపడుతున్న పనుల పూర్తి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెండింగ్ ని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉపాధి హామీ పథకంపై డ్వామా పిడి, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపించాలన్నారు. క్షేత్రస్థాయిలో లక్ష్యం మేరకు పనులను పూర్తి చేయడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. పెండింగ్ ఉన్న సిసి రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, పెండింగ్ వేగంగా పూర్తి చేయాలన్నారు. సిసి డ్రైన్స్ కు సంబంధించి పెండింగ్ ఉన్న గ్రౌండింగ్ పూర్తి చేసి పనులు పూర్తి చేయాలన్నారు. పశువుల తొట్టెలు, పల్లె వనాలు, చెత్త కలెక్షన్ టబ్స్, లేబర్ బడ్జెట్, డైలీ లేబర్ టర్నవుట్, 90 డేస్ హౌసింగ్, ఫారంపాండ్స్, పల్లె పుష్కరిణి, మినీ అమృత్ సరోవర్, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జల్ సంచాయ్ జన్ భాగీదరి, తదితర అంశాలకు సంబంధించి పెండింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. వేజ్ సీకర్స్ యావరేజ్ తక్కువగా ఉందని, 300 రూపాయలు వచ్చేలా పని చేయించాలన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ కి సంబంధించి కార్డుదారులను అప్లోడ్ చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పంచాయతీరాజ్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఏపిడిలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ లోని సమస్యలు పరిష్కరించాలి

### సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి



**రిపబ్లిక్ న్యూస్ అనంతపురం మే 26 :** రుద్రంపేట పంచాయతీలోని పలు సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ రుద్రంపేటలోనీ పంచాయతీలో పలు సమస్యలతో ఏళ్ళ తరబడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.పంచాయతీ పరిధిలో ఉన్న కాలనీలలో త్రాగడానికి నీరులేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు. కాలనీల ప్రజల దాహార్తిని తీర్చడానికి అధికారులు చొరవచూపి. సాయిబాబా తాగునీరు అందించాలని కోరారు. అనంతరం పి వి కె కె కాలేజ్ వెనకవైపు ఉన్న హాస్టల్లో నుంచి డ్రైనేజీ నీరు మొత్తం నిలవడం చేత కలానీలో దుర్వాసనతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అనంతరం చైతన్య కాలనీకి వెళ్లడానికి ప్రధాన రోడ్డు ఏర్పాటు చేయాలని, విమల ఫారుక్ నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న సైడ్ కాలువలో చికెన్ వ్యర్థ పదార్థాలు వేయడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తోంది. ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు మురికి నీటి కాల్వలు వెంటనేక్లీన్ చేయాలని కోరారు. అజయ్ ఘోష్ కాలనీలో పోలేరమ్మ దేవాలయం దగ్గర విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. మంచినీటి సమస్య గురించి అధికారులనుఅడిగినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. పంచాయతీ సెక్రెటరీకి వినతి పత్రం అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. సెక్రటరీ మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పంచాయతీ కార్యాలయాల వద్ద ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు ఇర్ఫాన్, లతీఫ్, సిపిఎం పార్టీ నాయకులు షేక్ అజాం భాష,, ఆదినారాయణ, కృష్ణవేణి, గఫూర్, వులిగప్ప, ఆది, నల్లప్ప, అక్కులప్ప, నారాయణస్వామి, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## (పాడా) కార్యాలయంలో పీజీఆర్ఎస్ఎస్ కార్యక్రమం




**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 26, (రిపబ్లిక్ న్యూస్ )** పిఠాపురం ఏరియా డవలప్మెంట్ అధారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో పాడా ఏపీడీ వసంత మాధవి పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పాడా ఏపీడీ వసంత మాధవి మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 55 అర్జీలు అందాయన్నారు. ఇందులో రెవెన్యూ -6, మునిసిపాలిటీ-19, పిఆర్ - 4, డీఆర్డీఏ - 8 ,ఇతరములు -18 వచ్చాయని ఆమె తెలిపారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం కమిషనర్ కనకారావు, తహసీల్దార్ గోపాల కృష్ణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సమాచారశాఖ ఆధ్వర్యంలో యోగా తరగతులు



**కాకినాడ జిల్లా ప్రతినిధి 26 మే,( రిపబ్లిక్ న్యూస్):** అంతర్జాతీయ యోగ దినోత్సవం-2025 పురస్కరించి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సమాచార పౌర సంబంధ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో యోగా తరగతులు ప్రారంభించారు. ఈ నెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకూ స్థానిక రాజాటాంక్ ఆవరణలో జిల్లా రెడ్ క్రాస్ యోగా కేంద్రంలో ఉదయం 7-30 గంటల నుండి 8-30 గంటల వరకూ కాకినాడ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు వారం రోజులు నిర్వహిస్తున్నారు. యోగ, ప్రణాయామ ప్రక్రియలలో శిక్షణా కార్యక్రమం మొదటిరోజు సోమవారం ఆయుష్ యోగ గురు రామా పల్లవి శిక్షణ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.కార్యక్రమంలో డిడి నాగార్జున, డివిజనల్ పిఆర్వో పెద్దింటి రవి, డిపిఆర్వో బాబురావు, పలువురు పాత్రికేయులు, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగా హారతి దర్శనం పుణ్యప్రదం - వారణాసి

**కాకినాడ జిల్లా ప్రతినిధి 26 మే, (రిపబ్లిక్ న్యూస్)**



గంగా హారతి దర్శించుకోవడం ద్వారా సకల పాపాలనుండి రక్షించబడుతారని ప్రముఖ జ్యోతిష్య పండితులు ఎన్ ఎఫ్ సి ఎల్ విశ్రాంతి అధికారి వారణాసి రవికుమార్ అన్నారు. మాస శివరాత్రి సందర్భంగా స్థానిక సర్పవరం లో భవానీ సమేత నీలకంటేశ్వర ఆలయ సమీపాన ఉన్న నారద సరోవర్ లో 175 గంగా హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. తొలుత ఎన్ ఎఫ్ సి ఎల్ విశ్రాంతి అధికారి మూర్తి స్వాగతం పలుకుతూ ప్రతి మాసం క్రమం తప్పకుండా మాస శివరాత్రి రోజున గంగా అమ్మవారికి శాస్త్రవేత్తంగా సోడశోపచార పూజ అర్చకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది అనంతరం గంగా హారతి కార్యక్రమాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించారు ఆ సమయం లో అంతర్జాతీయ గాయని సూర్యకుమారి చే భక్తి గీతాలను ఆలపించారు భక్తులచే శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణం అంతా మారుమోగింది ఎన్ ఎఫ్ సి ఎల్ విశ్రాంతి ఉద్యోగులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహణ





**కాకినాడ జిల్లా ప్రతినిధి 26 మే, (రిపబ్లిక్ న్యూస్)**

ఈరోజు అనగా ది.వి. 25.05.2025 తేదీ తెల్లవారు జామున పిఠాపురం టౌన్ జగ్గయ్య చెరువులో కాకినాడ ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశానుసారం జగ్గయ్య చెరువు ఏరియాలో సీఐ పిఠాపురం వారి సర్కిల్ ఎస్ఐలు మరియు సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి సదరు ఏరియాలో అనుమానితులను తనిఖీ చేసి మరియు వారి వద్ద నుండి సరైన పత్రాలు లేని సుమారు 43 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినారు అదేవిధంగా 15 లీటర్ల నాటు సారా సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది. కార్డునన్ సెర్చ్ అనంతరం సిఐ పిఠాపురం అక్కడే ప్రజలతో మాట్లాడి ఎవరైనా కొత్త వ్యక్తులు/అనుమానితులు కనిపించిన, ఏదైనా అసాంఘిక చర్యలు జరిగిన వెనువెంటనే పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా అక్కడ నివాసం ఉండే ఇంటి యజమానులు, కొత్త వ్యక్తులకు ఎవరికైనా ఇల్లు అద్దెకిచ్చేటప్పుడు వారి యొక్క వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించినారు.

# కాకినాడ ఐడిఎ & ఐ ఎమ్ ఎ ఆధ్వర్యాన బ్రహ్మశ్రీ వెంకట రత్నం నాయుడు కి ఘన నివాళులు

**కాకినాడ ప్రతినిధి మే 26, ( రిపబ్లిక్ న్యూస్)**



కాకినాడ ఐ ఎమ్ ఎ మరియు ఐడిఎ ఆధ్వర్యాన బ్రహ్మశ్రీ రఘుపతి వెంకట రత్నం నాయుడు గారి వర్థంతి సంధర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాకినాడ ఐ ఎమ్ ఎ కార్యదర్శి డా చిట్ల కిరణ్ మాట్లాడుతూ "రఘుపతి వేంకటరత్నం నాయుడు ( అక్టోబరు 1, 1862 - మే 26, 1939) విద్యావేత్తగా, సంఘసంస్కర్తగా, పవిత్రతకు సంకేతంగా, బ్రహ్మర్షిగా భారతదేశంలోని తెలుగు ప్రాంతాలలో పేరుపొందిన వ్యక్తి అని, సంఘ సంస్కరణోద్యమమన్నా, బ్రహ్మసమాజమన్నా గుర్తుకు వచ్చే పేరు కందుకూరి వీరేశలింగం పంతులుతో పాటు రఘుపతి వెంకటరత్నం నాయుడుదే అని అన్నారు.

కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"మన దేశం లో విద్య కి నోచుకోని మహిళల విద్యావ్యాప్తికై నాయుడు కృషిచేసారని ,పి.ఆర్ కళాశాలలో స్త్రీలకు ప్రవేశం కల్పించడమే కాక, వెనుకబడిన వర్గాల, బీద విద్యార్థులకు వసతి, భోజన సౌకర్యం ఏర్పాటు చేసారని బ్రహ్మసమాజంలో చేరి, కాకినాడలో ఉపాసనా కేంద్రాన్ని నిర్మించారని బ్రహ్మసమాజ సిద్ధాంతాలలో ముఖ్యమైన కులవ్యవస్థ నిర్మూలనకు కృషిచేసి, మద్యనిషేధం కొరకు శ్రమించారని తెలిపారు.

1923లో మద్రాసు శాసనమండలి సభ్యుడుగా ఉన్నప్పుడు మద్యనిషేధం బిల్లు కొరకు ప్రభుత్వాన్ని ఒత్తిడిచేసారని అలాగే వేశ్యావృత్తి నిర్మూలనకు కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త ని ప్రతీ భారతీయుడు స్మరించుకొవాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ మరియు ఐ ఎమ్ ఎ సభ్యులు పాల్గొన్నారు.





# బ్రాందీ షాపులకు జలక్

# సిట్టింగుకు నో

**కాకినాడ ప్రతినిధి మే 26, (రిపబ్లిక్ న్యూస్):**

బ్రాందీ షాపు యజమానులకు జలక్ తగిలింది ఎన్నాళ్ళు అదే దుకాణంలో మందు కొనుగోలు చేసి అక్కడే తాగిన మందుబాబులకు ఆదివారం అధికారులు జలక్ ఇచ్చారు. బ్రాందీ షాపుల వద్ద తాగేందుకు అనుమతి లేదంటూ ఆదేశాలు ఇచ్చారు. ఇన్నాళ్లు అదే దుకాణం దగ్గర కొనుగోలు చేసి తాగిన మందుబాబులు ఖంగు తిన్నారు. ఆదివారం కదా మందు తాగి ఎంజాయ్ తాగుదామనుకున్నా ఈ బాబులకు బాధతో తిట్టుకుంటూ వెను తిరుగుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఇస్తున్న కమిషన్ సరిపోలేదని సిట్టింగులకు అవకాశం కల్పిస్తే మరింత విక్రయాలు పెరుగుతాయనే ఆలోచనలతో ఉన్న యాజమానులు ఈ ఆదివారం బోరుమన్నారు.



# ప్రముఖ సంఘసంస్కర్త రఘుపతి వెంకటరత్నం నాయుడు 86 వ వర్ధంతి సందర్భంగా ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఘన నివాళి

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 26, (రిపబ్లిక్ న్యూస్ )**



కాకినాడ, మే 26బీ ప్రముఖ సంఘసంస్కర్త, విద్యావేత్త రఘుపతి వెంకటరత్నం నాయుడు 86 వ వర్ధంతి సందర్భంగా ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జిల్లా క్రీడా మైదానం వద్ద గల వెంకటరత్నం నాయుడు విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్. గోవిందరాజులు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ముందుగా యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ, అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కెఎంఎంఆర్ ప్రసాద్ లు వెంకటరత్నం నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘుపతి వెంకటరత్నం నాయుడు మద్రాసు యూనివర్సిటీ తొలి తెలుగు వైస్ ఛాన్సలర్ గా చేసిన విద్యావేత్త అని కొనియాడారు. పి .ఆర్ . కళాశాల ప్రిన్సిపాల్ గా తొలిసారిగా మహిళలకు ప్రవేశం కల్పించి చరిత్ర సృష్టించారని తెలిపారు. ఆంధ్ర లో బ్రహ్మ సమాజ స్థాపకులు గా నిలిచి సమాజంలో దురాచారాలపై రాజీలేని పోరాటం నడిపారన్నారు. ఎందరో అనాథలను ఆదరించి, విద్యాబుద్ధులు నేర్పిన రఘుపతి వెంకటరత్నం నాయుడు ధన్యజీవి అని కొనియాడారు. వారి స్ఫూర్తితో కాకినాడ నగరంలో యుటిఎఫ్ టీచర్స్ హెూం కేంద్రం గా 2016 లో ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ ఏర్పడిందన్నారు. సమకాలీన రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలపై ప్రతీ నెలా సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటితరం రఘుపతి వెంకటరత్నం నాయుడు స్ఫూర్తితో నేటికీ కొనసాగుతున్న సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రవి చక్రవర్తి, నాయకులు వివి రమణ, కెవిన్ రాజు, వి. ఉమామహేశ్వరరావు, పి. మధుకుమార్, ఎం. అర్జునరావు, సుబ్రహ్మణ్యం, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎస్ వర్మ , సిఐటియు నాయకులు మలక వెంకట రమణ, మేడిశెట్టి వెంకట రమణ, ఈశ్వరరావు, జాన్, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి హామీ మేరకు APMCA రాష్ట్ర నాయకుల సమ్మె విరమణ

## : వారిని అనుసరిస్తూ APMCA చిత్తూర్ జిల్లా సమ్మెవిరమణ

**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 27 మే ( రిపబ్లిక్ న్యూస్ ):**

గత 27 రోజులుగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మె విషయంలో, గౌరవ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యుల హామీ మేరకు, APMCA నాయకులు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం నాడు గౌరవ మంత్రి గారిని కలిసి APMCA సమస్యల మీద చర్చించడం జరిగింది, ఈ క్రమంలో మంత్రివర్యులు కూడా సానుకూలంగా స్పందించి, సమ్మె విరమించి విధులకు హాజరు అవ్వాలని, రాబోయే కాలంలో సమస్యల మీద పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం తో , గౌరవ మంత్రివర్యుల హామీ మేరకు APMCA రాష్ట్ర నాయకులు నిరంజన్, సందీప్, వినోద్ సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు.వారిని అనుసరించి చిత్తూర్ జిల్లా కమిటి కూడా సమ్మెను విరామిస్తునట్టు రిపబ్లిక్ మీడియా తో జిల్లా కమిటి నాయకులు తెలిపారు. APMCA జిల్లా కమిటీ అధ్యక్షులు కల్పన,ఉపాధ్యక్షులు



- భానుప్రియ

జెనరల్ సెక్రటరీ - కీర్తిప్రియ, కోఆర్డినేటర్ - రషీద్

సభ్యులు - దివ్య , సుధీర్ , జ్యోతీశ్వర్ , అరుణ , సుకన్య , కవిత , అన్నపూర్ణ , శేషకుమార్ , దీప్తి , జ్యోతి , మోహన్ కుమారి , మాధవి తదిత్ర జిల్లా కమిటి నాయకులు రిపబ్లిక్ మీడియా తో మాట్లాడుతూ, "ఈ సమ్మె కాలంలో తమకు పర్మిషన్స్ ఇచిన కలెక్టర్ గారికి, వైద్య ఆరోగ్య శాఖ అధికారిగారికి, పోలీస్ అధికారులకు, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బందికి, మెడికల్ ఆఫీసర్లకు ధన్యవాదాలు తెలిపారు ఈ సమ్మెలో తమకు అన్ని విధాలుగా సపోర్ట్ గా ఉన్న సూపెర్వైసోర్ క్యాడర్ ఉద్యోగులకు, ANM లకు, ASHA కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . అలాగే ఈ సమ్మె లో తాము ఎలా ముందుకు వెళ్ళాలి అని ప్రతి అడుగులో తమకు తోడుగా ఉన్నటువంటి APNGGO సంఘ నాయకులకు, ఏపీ హంస నాయకులకు, AP PHC Doctors Association నాయకులకు, PH&MEU నాయకులకు, APNSS నాయకులు, నర్సింగ్ సంఘాలు, స్టూడెంట్ ఫెడరేషన్ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులకు, మరి ముఖ్యంగా వారి సమస్యలు ప్రభుత్వానికి తెలిసేలా ఎప్పటికప్పుడు వారి సమస్యలను వార్తాపత్రిక లో కథనాలు వేస్తూ మాకు తోడ్పాటు అందించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

# కడప మహానాడుకు బయలుదేరిన కాకినాడ సిటీ నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు



**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 26,( రిపబ్లిక్ న్యూస్)**కడప జిల్లా సికె దిన్నె వద్ద ఈ నెల 27 28 29 తేదీలలో జరిగే తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పసుపు పండగ మహానాడుకు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలతో కాకినాడ నుండి కడప మహానాడుకు తరలి వెళ్లారు. నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జెండా ఊపి బస్సులను కార్లను ప్రారంభించారు.ఆ సందర్భంగా మల్లిపూడి వీరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల పసుపు పండగ మహానాడుకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిమంది కార్యకర్తలు తరలి వస్తున్నారని, 27 వ తేదిన రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలు పై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని, 28 వ తారీఖున తెలుగు వారందరి ఆరాధ్య దైవం, యుగపురుషుడు, మహనీయులు శ్రీ నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా మహానాడు నందు ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని, 29 వ తేదిన సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారితో పాటు తుమ్మల రమేష్, %పీూ% తాజుద్దీన్, %ూఖ% రహీమ్, కొల్లాభక్తుల అప్పారావు, %ూఎణ% మెంటారావ్, మల్లాడి గంగాధరం, బంగారు సత్యనారాయణ, మూగు రాజు, ఏరిపిల్లి రాము, ఓలేటి పాండురంగ, పొంగా బుజ్జి, బాలసాది రంగారావు, గుమ్మల్ల చిన్న, అంగాడి దుర్గారావు, పట్టా ధనలక్ష్మి, అమలకంటి బలరాం, కోడూరి పెద్ద, రెడ్డణం సత్తిబాబు, చింతపిల్లి తాతారావు, సయిద్ అలీ, తెప్పల రామలింగేశ్వర రావు, పెదపూడి కుమార్, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, వాసంశెట్టి చిట్టప్ప, పెరుమల్ల బలరాం, పాలిక నాని, తదితరులు తరలి వెళ్లారు.

# భూమి వివాదంలో గాయపడిన వృద్ధుడిని పరామర్శించిన బహుజన సేన నేతలు



**కుప్పం 26,మే(రిపబ్లిక్ న్యూస్)** చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం రామగాని పల్లి నివాసం ఉన్నటువంటి కోటపల్లి నేతప్ప పై అదే గ్రామానికి చెందినటువంటి వెంకటేష్ కుమారులు శివకుమార్ సుబ్రహ్మణ్యం అతని కుటుంబ సభ్యులు వృద్ధుడి పైన దాడి చేసిన సంగతి తెలుసుకున్న బహుజన సేన నేతులు వెళ్లి పరామర్శించడం జరిగింది. వీరు మాట్లాడుతూ వృద్ధుడు అని కూడా చూడకుండా తనపై దాడి చేసినవారి పైన సదరు రాళ్లు బూదుగురు సబ్ ఇన్స్పెక్టర్ వారు తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పై నిలిచిన వర్షపు నీరు

**మంత్రాలయం మే27(రిపబ్లిక్ న్యూస్):-**



మండల కేంద్రమైన పెద్దకడబూరు ప్రధాన రహదారి కి రెండు ప్రక్కల ఉన్న మరుగు కాలువలు పూడికతో నిండిపోవడంతో వర్షపు నీరు కాలువలోకి ఫ్లో కాకుండా రోడ్డుపైనే నిలబడిన దృశ్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రధాన రహదారి వెంబడి ఉన్న మరుగు కాలువలను నెలకొకసారి మరుగు తొలగించి క్లీన్ చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా సంవత్సరమునకు రెండుసార్లు మాత్రమే పూడికతీత తొలగించడం జరుగుతుంది . అలా వ్యవహరిస్తుడంతో ప్రధాన రహదారికి రెండువైపులా ఉన్న మరుగు కాలువలు పూర్తిగా చెత్త తోను పూడికతోను నిండిపోవడంతో రహదారి పైనే వర్షపు నీరు నిల్వ ఉంటుంది. దీంతో ప్రజలు నిత్యం వర్షపు నీరులోనే నడుస్తూ ఉన్నారు ఇప్పటికైనా పెద్దకడబూరు పంచాయతీ అధికారులు ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న మరుగు కాలువలను క్లీన్ చేసి వర్షపు నీరు కాలువలోకి ఫ్లో అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పెద్దకడబూరు ప్రజలు కోరడమైనది.




# అదిరిందయ్యా చంద్రం!!



## రోడ్డు పై వర్షంలో తన బట్టలు ఉతుక్కున్న వ్యక్తి
## ఉతుకుతున్న తీరును చూసి ఆశ్చర్యంగా చూసిన ప్రజలు
## తాండూరు పట్టణ నడి రోడ్డుపై సంఘటన

**వికారాబాద్ జిల్లా26 మే (రిపబ్లిక్ న్యూస్)**
వర్షం పడుతుందంటే కొందరు వర్షంలో తడుస్తూ ఎంజాయ్ చేస్తూ డాన్స్ చేయడం చూశాం అలాగే క్రీడలు ఆడడం కూడా చూసాం కొంతమంది స్నానాలు చేసిన సంఘటనను కూడా చూశాం కానీ ఇక్కడ ఓ వ్యక్తి వర్షంలో తడుస్తూ తాను వేసుకున్న బట్టలను ఉతుక్కున్నడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ నడిరోడ్డుపై చోటు చేసుకోవడంతో చూసిన వారందరు అదిరిందయ్యా చంద్రం అంటూ కితాబ్ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో మధ్యాహ్నం ఏకధాటిగా వర్షం కురిసింది. అయితే ఈ వర్షంలో ఒక వ్యక్తి తాండూర్ బస్ స్టేషన్ రోడ్డు మార్గం లో రోడ్డుపై కూర్చొని తన యొక్క చొక్క ను విప్పి బట్టలు ఉతుక్కున్నాడు ఇది చూసిన వారందరూ అవక్కయ్యారు. దీనిని కొందరు వీడియోలో కూడా తీశారు అదిరిందయ్యా చంద్రం అంటూ కితాబు కూడా ఇచ్చారు. ఇలా బట్టలు ఉతకడం పై అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు

# వైభవంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయ 15వ వార్షికోత్సవం

## ఆకట్టుకున్న పేరేనీ శివతాండవము, తెలంగాణ నృత్య ప్రదర్శన, ప్రవచనాలు,
## వినాయక స్వామిని దర్శించుకున్న ప్రముఖులు భక్తజనం





**తాండూరు 26 మే (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు పట్టణం ఆదర్శ తులసి నగర్ లో కొలువుదీరిన శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ 15వ వార్షికోత్సవం సోమవారం వైభవంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, ధ్వజారోహణము, అభిషేకము భగవద్గీత పారాయణము, గణపతి హెూమం, నిర్వహించారు. భక్తులు స్థానిక కాలనివాసులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అలాగే పుర ప్రముఖులు రాజకీయ నాయకులూ కూడా స్వామివారిని దర్శించుకున్నారు. వార్షికోత్సవంలో భాగంగా భక్త సురేష్ వారి ఆధ్వర్యంలో ప్రవచనాలు ,అదేవిధంగా పెరిని శివతాండ నిత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. అలాగే తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శన కూడా నిర్వహించారు అనంతరం మహా అన్నదాన ప్రసాదాన్ని భక్తులకు ఆలయ కమిటీకి నిర్వాహకులు అందజేశారు.

# నిరుద్యోగ యువత జాబ్ మేళా

## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### భద్రేశ్వర దేవాలయ రేనవేషన్ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్



**వికారాబాద్ జిల్లా 26 మే ( రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా తాండూరునియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఉద్దేశంతో ఈ నెల 29వ తేదీన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని తాండూరు భద్రేశ్వర దేవాలయ రేనవేషన్ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల గురువారం 29వ తేదీన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళా ను ప్రతి ఒక్క నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్




మేళాలో తాండూరు నియోజకవర్గంలో దాదాపు 10వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తాండూరు నియోజకవర్గం నిరుద్యోగ సమస్యలను తీర్చేందుకు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు .ఈ అవకాశాన్ని ప్రతి నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సెకండరీ గ్రేడ్ టీచర్లకు బదలీ ల లో మాన్యువల్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలి - ఆప్టా

**కర్నూలు ప్రతినిధి మే 26 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రం ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీల లో సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ జరపాలని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు మరియు రాష్ట్ర విద్యాశాఖ అధికారులను లేఖ ద్వారా కోరటం జరిగింది. తమ లేఖ యందు సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ కోరటం కొరకు కారణాలు వివరించారు. 100 లోపు ప్లేసెస్ ఆప్షన్ ఇవ్వాల్సి వచ్చినపుడు ఆన్లైన్ కౌన్సెలింగ్ మంచిది.కానీ %SGT% లు యే జిల్లాలో చూసినా, 2500 పైగా ఉన్నారని అందరూ రియాపోర్షన్మెంట్ నో లేదా 8 సం. పూర్తి చేసిన వారో ఉన్నారని
2000 నుంచి 3000 వరకూ ప్లేస్ లు ప్రాధాన్యత క్రమం లో ఆప్షన్ ఇవ్వటం చాలా కష్టం మరియు ఆయా ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడి కి గురవుతారు.
పోనీ.ఆన్లైన్ చేస్తే ఏదైనా ప్రయోజనం ఉందా అంటే ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ.

**నష్టాలు:**

1.పొరపాటున ఒక స్కూల్ పేరు టచ్ ఐపోతే అది ప్రాధాన్యత లో చేరిపోతుంది. అలా జరిగి ఇబ్బంది పడుతున్న వారు.కో కొల్లలు.

2.3000 లేదా 4000 ప్రాధాన్యత లో. ఒక 300 ఇస్తే చాలు తరువాతవి యాడ్ చేసేయొచ్చు అనుకుంటే పొరపాటే అన్నీ స్థానాలకు ప్రాధాన్యత క్రమంలో ఒకేసారి ఆప్షన్ ఇవ్వాలి.ఇది చేయటం చాలా కష్టం.



3. మనకంటే తరువాత ఉండేవారి ఖాళీ చేసే స్థానం arising వేకెన్సీ గా వస్తుంది అని నమ్మిస్తారు.
చాలా అరుదు.Compulsory% వాళ్ళకే ప్లేసెస్ ఉండకపోతే తక్కువ పాయింట్స్ వచ్చే వారికి వేరే ప్లేస్ వచ్చే అవకాశం లేదు కాబట్టి arising ఉండవు.

4. దీని వల్ల ఎవరికి ఉపయోగం అంటే అధికారులకు శ్రమ శ్రమ లేకపోవడం ,సమయం వృధా కాకుంటం .అందుకోసమే ఆన్లైన్ చేద్దాం అంటున్నారు.

5. జిల్లాలో లో పని చేసే ఉపాద్యాయులు అందరికీ ఆ జిల్లా పూర్తి భౌగోళిక అవగాహన కలిగి ఉండరు. ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయుల కు మరింత కష్టం.

మాన్యూవల్ వల్ల లాభాలు ఈ విధంగా ఉన్నాయి.
అప్లికేషన్ పెట్టేసి పెద్దగా ప్లేసెస్ గురించి విచారణ లేకుండా ప్రత్యక్షంగా గా కౌన్సిలింగ్ కి హాజరయి, అక్కడ ఉన్న ప్లేస్ లో మంచి ప్లేస్ కోసం బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవచ్చు .కౌన్సిలింగ్ లో ఒక స్కూల్ కి సంబంధించి వివరాలు అక్కడికక్కడే తెల్సుకుని, లేదా స్నేహితులను కనుక్కునే వీలుంటుంది.
Spouse కోటా వారికీ మరింత లాభం.
మన ముందు ఖాళీ చేసి అప్పటికప్పుడు వేకెన్సీస్ arise అయ్యే ప్రయోజనం కేవలం మాన్యూవల్ లో నే ఉంటుంది.
తక్కువ పాయింట్ లు వారు అన్నీ స్కూల్స్ గురించి తెలుసుకోవలససిన అవసరము లేదు. వారి నెంబర్ వచ్చినప్పటికి ఉన్న వేకెన్సీస్ గురించి తెలుసుకుంటే చాలు
మానసిక ఒత్తిడి ఉండదు.
చివరలో మంచి వేకెన్సీస్ లేకపోయినా ఉన్న వాటిలో మంచిది ఎంచుకోవచ్చు
చివరగా ఆన్లైన్ కౌన్సిలింగ్ అంటే 50/100 ప్రాధాన్యత లు ఇచ్చే కాలేజీ అడ్మిషన్స్ లేదా కొన్ని రకాల జిల్లా స్థాయి తక్కువ సంఖ్యలో ఉన్న ఉద్యోగానికి కానీ. ఎి%ూ+ు% లాంటి ఎక్కువ క్యాడర్ వారికీ ఎంతమాత్రం ఉపయోగం లేదు. పైగా నష్టమే.
పై ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలి అని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా )పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ను రాష్ట్ర అధ్యక్షుడు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు కోరటం తెలిపారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా భగవాన్ యాదవ్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 26( రిపబ్లిక్ న్యూస్)**



బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక భగవాన్ యాదవ్ ను నియమిస్తూ ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా ఇంచార్జీ ముసిపట్ల లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భగవాన్ యాదవ్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేశం లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బీసీ లను ఐక్యం చేస్తూ, జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గాలను ఏర్పాటు చేయించి, బీసీలు రాజ్యాధికారం సాధించేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రైతు గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

## ప్రతి రైతుకు రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి -ఏ ఈ ఓ కృష్ణాపాల్



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (రిపబ్లిక్ న్యూస్):**కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పథకంలో భాగంగా అగ్రి స్టాక్ పేరుతో దేశవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ రైతు గుర్తింపు కార్డులను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టిందని పిప్రి వ్యవసాయ విస్తరణ అధికారి క్రిష్ణపాల్ సింగ్ చౌహాన్ తెలిపారు.సోమవారం రైతు వేదికలో గిర్నూర్,కాండ్లి, కనకదుర్గ,మోహద,పిప్రి, వర్తమన్నూర్ గ్రామ రైతులతో సమావేశమై రైతు గుర్తింపు కార్డుల జారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ రెవెన్యూ పట్టా పాస్ బుక్కులు ఉన్న రైతులందరూ తప్పనిసరిగా రైతుగుర్తింపు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. దీనికొరకు ఆధార్ నంబర్ కు మొబైల్ నంబరు లింకు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. దేశవ్యాప్తంగా రైతులందరి వివరాలను డిజిటలైజేషన్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల భవిష్యత్తులో రైతులకు కేంద్రప్రభుత్వ పథకాలు అందించడం సులువుగా మారనుందని ఏఈఓ తెలిపారు. ఈ కార్డులో రైతుకు సంబంధించిన భూమి వివరాలు, నేల రకం, సాగు చేస్తున్న పంటల వివరాలు, ఆధార్ కార్డు లింక్, బ్యాంక్ అకౌంట్ లింక్ చేయడం ద్వారా ఈ ఒకే ఒక్క కార్డులోరైతుకు సంబంధించిన పూర్తి వివరాలు నిక్షిప్తం కానున్నాయి. పీఎం కిసాన్, సాయిల్ హెల్త్ కార్డు, సిసిఐ మరియు యఫ్.సి.ఐ వంటి ఎంఎస్పి కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవడం మొదలగు కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి కానుంది. కావున రైతులందరూ తప్పనిసరిగా ఈ రైతు గుర్తింపు కార్డు కొరకు విధిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# హలో వరంగల్ చలో వరంగల్

## పెద్ద ఎత్తున తరలి రావాలి - ఆరెల్లి మల్లేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (రిపబ్లిక్ న్యూస్):** భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ వెచ్చేయానుంట్లు వారికీ ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ జాతీయ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ అన్నారు. ఈ రోజు జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్చార్జి మడిపల్లి మనోజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆరెల్లి మల్లేష్ హాజరై మాట్లాడారు వరంగల్ లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశములో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మొదటి తరం సీనియర్ నాయకులు అడ్వకేట్ సందూరి వినయ్ సాగర్, ఇండ్ల ఎల్లన్న , ఆర్టీసీ రిటైర్డ్ సీనియర్ నాయకులు ఆరేపల్లి గణేష్ ,ఎం ఈ ఎఫ్ నాయకులు గుర్రాల ఆశన్న ,కొల్లూరి కృష్ణ పసుల వేణు ,కడదారపు భూమన్న అడ్డికి సునీల్ ,ఎం ఎస్ ఎఫ్ నాయకులు చిప్పకుర్తి అఖిల్, పుల్లూరి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

## మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

### కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గాజుల మాధవి కమలాకర్

**తాండూరు 26 మే (రిపబ్లిక్ న్యూస్)**



ఈనెల 29వ తేదీన తాండూరు పట్టణంలో నిర్వహించబడే మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు సువర్ణ అవకాశమని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గాజుల మాధవి పేర్కొన్నారు. ఈనెల 29న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో వినాయక కన్వెన్షన్ హాల్లో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లుగా ఆమె తెలిపారు. గురువారం ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ జాబ్ మేళా లో 50 కి పైగా ప్రవేట్ సంస్థ కంపెనీలు హాజరవుతాయని, ఈ జాబ్ మేళా లో తాండూరు నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇందులో అన్ని రంగాల ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఎంపికలో నైపుణ్యం లేకపోయినా కూడా 3 నెలల పాటు ఉచిత శిక్షణ వసతి, భోజనం అందించి వారి నైపుణ్యాన్ని పెంచే అవకాశం కూడా ఉందని అన్నారు. ఇదంతా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవ తీసుకొని యువకుల కోసం అందిస్తున్నారని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం

-రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ .






**కర్నూలు ప్రతినిధి మే 26(రిపబ్లిక్ న్యూస్)**
ఉమ్మడి కర్నూలు జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కిడ్స్ వరల్డ్ లోని కొనిజేటి రోశయ్య కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు టైక్వాండో క్రీడ అని, ప్రత్యర్థుల నుండి కాపాడుకునేందుకు ఈ విద్య దోహదపడుతుందన్నారు. దేశాన్ని కాపాడే శక్తి భావి భారత పౌరులైన నేటి బాలల్లో ఉందని, అటువంటివారు ఇలాంటి విద్యను నేర్చుకొని భారత ఖ్యాతిని విస్తరింప చేయాలని తెలియజేశారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించే వారికి మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. క్రీడల నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. విద్యార్థులు టైక్వాండో లాంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, అలాగే ప్రత్యర్థుల నుంచి తమను తాము రక్షించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొని దేశాన్ని రక్షించే సైనికులుగా ఎదగాలని ఆయన కోరారు. విద్యార్థులు రొటీన్ కోర్సులను కాకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు త్వరగా లభించే కోర్సులకు ప్రాధాన్యత ఇచ్చి చదువుకోవాలని సూచించారు .ముఖ్యంగా టెక్నికల్ కోర్సులు చదవడం వల్ల ఉద్యోగ అవకాశాలు త్వరగా వస్తాయని చెప్పారు. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థులు అందుకు తగిన విధంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ప్రముఖ న్యాయవాది ఎం. శ్రీధర్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, కర్నూలు టైక్వాండో ఇంచార్జ్ సతీష్ బాబు తదితరులు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో క్రీడల అభివృద్ధికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆయన తనయుడు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అందిస్తున్న సహకారం మరువలేని దని చెప్పారు. వారి సహకారం నిరంతరం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నంద్యాల ఇంచార్జ్ మాజిత్, టైక్వాండో మాస్టర్స్ వీరేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం..ముఖ్యమంత్రి సహాయ నిధి

-6,79,424 రూ.ల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చరితారెడ్డి..







**ఓర్వకల్లు మిడుతూరు. : ప్రతినిధి మే 26(రిపబ్లిక్ న్యూస్)**
ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అన్నారు. సోమవారం కర్నూలులో ఎమ్మెల్యే స్వగృహంలో పాణ్యం నియోజకవర్గానికి చెందిన 12 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**సీఎంఆర్ఎఫ్ అందుకున్న వారిలో లబ్దిదారుల వివరాలు:**
షేక్ జునేద్ (చైల్డ్)-26,314,
బోయినీ సువర్ణ-45 వేలు,
ఎర్రన్న గారి వెంకటేశ్వరమ్మ 20వేలు,
బైసానీ శ్రీనివాసులు 38,600,
చాకలి ఎల్లమ్మ-30,786,
ఉప్పరి వెంకటేశ్-3,02,270,
కళ్ళపారి ఉపేంద్ర(డెత్) 92,241,
షేక్ ఖాజా హుస్సేన్- (డెత్)44,350,
మనోజ్ (చైల్డ్) 55,300,
జింకల లక్ష్మీదేవి 25వేలు,
నంద్యాల మల్లికార్జున (డెత్)-3 లక్షలు,
షేక్ హుస్సేన్ భాష-36,377 రూ.లు మంజూరు అయ్యాయని వీరందరికీ చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.వివిధ రోగాలతో బాధపడుతున్న వారందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి వచ్చే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఇద్దరు మహిళలకు విజయవంతంగా శస్త్రచికిత్స

## జిజిహెచ్ లో రెండు అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతం






**కర్నూలు ప్రతినిధి మే 26(రిపబ్లిక్ న్యూస్)**
ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సర్జరీ విభాగంలో 15 ఏళ్ల ఎలిషా రాణి , పాములపాడు నివాసితురాలు) వాంతుల్లో రక్తస్రావం వంటి లక్షణాలతో ఆసుపత్రికి వచ్చారు. ఆమెకు పరీక్ష నిర్వహించగా అన్నవాహిక వేరిసెస్‌తో కూడిన పోర్టల్ హైపర్‌టెన్షన్‌గా నిర్ధారణ అయ్యింది. హెమోగ్లోబిన్ 6 గ్రాములు, ప్లేట్లెట్ కౌంట్ 60,000గా ఉండడంతో ఎండోస్కోపిక్ బ్యాండ్ లిగేషన్ చేశారు. అనంతరం శస్త్రచికిత్సా పరిశీలనలో స్ప్లినోరీనల్ షంట్ శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం ప్లేట్లెట్ కౌంట్ 5 లక్షలకు పెరిగింది. శస్త్రచికిత్సానంతరకాలం అనుకూలంగా సాగింది మరియు లక్షణాలు పూర్తిగా తగ్గిపోయాయి అని అన్నారు.మరొక పేషెంట్ రోగిణి, 29 ఏళ్ల పర్వీన్, బాలవెంకటాపురం, అనంతపురం జిల్లా) గర్భాశయ రక్తస్రావంతో ఆసుపత్రికి వచ్చారు, ఇది పోర్టల్ హైపర్‌టెన్షన్‌కు అరుదైన ప్రదర్శన. ఎండోస్కోపీలో ఈమెకు కూడా అన్నవాహిక వేరిసెస్ గుర్తించి బ్యాండ్ లిగేషన్ అనంతరం శస్త్రచికిత్సా పరిశీలనలో పెద్ద పరిమాణంలో కొల్లాటెరల్స్ మరియు పోర్టల్ క్యావెర్నోమా గుర్తించబడినట్లు తెలిపారు. స్ప్లినెక్టమీ నుంచి నిర్వహించబడగా, స్ప్లీన్ బరువు 1.5 కిలోలుగా నమోదు అయ్యింది. ప్రాథమికంగా 50,000గా ఉన్న ప్లేట్లెట్ కౌంట్ ఆపరేషన్ అనంతరం 4 లక్షలకు పెరిగింది. శస్త్రచికిత్సానంతర కాలం ప్రశాంతంగా సాగింది. ఈ శస్త్రచికిత్సలను డాక్టర్ రామకృష్ణ నాయిక్ నిర్వహించారు వీరికి తోడుగా ప్రొఫెసర్ డాక్టర్ జయరాం , అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సబీరా , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మన్సూర్ బాషా , డాక్టర్ ప్రణీత్ మరియు పీజీలు కూడా శస్త్రచికిత్స బృందంలో భాగమయ్యారు అనస్తీషియా విభాగాన్ని ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ నేతృత్వం వహించగా, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళి ప్రభాకర్ , అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రఘు ప్రవీణ్ మరియు డాక్టర్ సంధ్యా కీలక పాత్ర పోషించారు వీరందరికీ సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ పి. హరిచరణ్ మరియు ఆసుపత్రి సూపరిండెంట్ శస్త్రచికిత్స బృందాన్ని అభినందించినట్లు తెలిపారు.

# మనిషి జీవితంలో యోగా భాగం కావాలి

జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య







**కర్నూలు ప్రతినిధి మే 26(రిపబ్లిక్ న్యూస్)**
మనిషి జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు.సోమవారం ఉదయం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లి గ్రామం బ్రహ్మ కుమారి మ్యూజియం లో యోగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న విశాఖపట్నం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు యోగా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని జేసీ తెలిపారు..ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు.. మండల స్థాయిలో యోగా కాంపిటీషన్ కి సంబంధించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి పోటీల్లో పాల్గొనేలా అవకాశం కల్పించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రజలందరినీ యోగ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేస్తూ చైతన్య పరచాలని జేసీ పిలుపునిచ్చారు.అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయ, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, ఎంపిడిఓ, తహసీల్దార్, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, బ్రహ్మ కుమారీ లు, యోగభ్యాసకులు, అధికారులు పాల్గొన్నారు.

# సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు

ఎ పి ఫుడ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నరహరి విశ్వనాథ్ రెడ్డి



**నంద్యాల, మే 26, రిపబ్లిక్ న్యూస్ ::**కేంద్ర ప్రభుత్వం ద్వారా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సహకారం తో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ నుంచి వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి అన్నారు.
సోమవారం విజయవాడలోని కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎ పి ఫుడ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ విజయకుమార్ యాదవ్ ను సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నరహరి విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ కు అన్ని సహాయ సహకారాలు అందించేందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా కృషి చేస్తానని, రాష్ట్రం నుంచి సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని నరహరి విశ్వనాథ్ రెడ్డి అన్నారు.

# రాష్ట్రం పైన పగబట్టిన వైస్సార్సీపీ నాయకులు

- ధరూరు జేమ్స్,రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ కర్నూలు



**కర్నూ లు ప్రతినిధి మే 26 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రతిపక్షం లొ ఉన్న సమయంలో జగన్ మోహన్ రెడ్డి 33 వేల ఎకరాలలో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్వాగతిస్తున్నాను అంటూ,రాజధానిని తరలించబోనూ అంటూ నిండు శాసనసభలో చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మాట మారుస్తు ఏకైక రాజధానిగా అమరావతిని నేను అంగీకరించబోను మూడు రాజధానులు ఏర్పాటు చేయబోతున్నాను అంటూ మాటమార్చి రాజదాని నిర్మాణం కోసం భూములిచ్చి రాష్ట్రం కోసం,భావితరాల భవిష్యత్తు కోసం త్యాగం చేసిన రైతులకు అన్యాయం చేసిన ఒక 420 జగన్ మోహన్ రెడ్డి. తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికీ రాజదాని లేకుండాచేసి అభివృద్ధిని అడ్డుకున్న ఒక అసమర్థుడు జగన్ మోహన్ రెడ్డి.భారత దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్ .అలాంటి రాష్ట్రానికీ ఒకే రాజదాని ఉన్న విషయాన్ని గ్రహించకుండా విభజనకు గురైన మన చిన్న రాష్ట్రానికీ మూడు రాజధానులు అనటం జగన్ మోహన్ రెడ్డి మూర్ఖత్వానికి నిదర్శనం.వైస్సార్సీపీ మాజిమంత్రులు రాజదాని అమరావతి ప్రాంతాన్ని ఒకరు ఎడారి అన్నారు, ఒకరు స్మశానం అన్నారు రాజదాని నిర్మాణాన్ని అడ్డుకున్నారు. నేడు కూడా కొందరు వైస్సార్సీపీ నాయకులు గంగిరెద్దులాగ జగన్ మోహన్ రెడ్డి జగన్ మోహన్ రెడ్డి మాటలకు తలఊరీపుతూ రాజదాని అమరావతి పైన జనసంచారం లేని ఎడారి అంటూ మరోసారి విమర్శలు చేయటం రాష్ట్రం పట్ల వైస్సార్సీపీ నాయకులలో ఉన్న ద్వేషానికి నిదర్శనం.వైస్సార్సీపీ నాయకులకు, జగన్ మోహన్ రెడ్డి కి రాజదాని అంటే కేవలము ఒక రాజకీయ కేంద్రంగా మాత్రమే కనిపించటం విచారకరం.రాష్ట్ర రాజదాని అంటే రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నమని, రాజదాని అంటే పరిపాలనా కేంద్రమని, రాష్ట్ర రాజదాని అంటే పెట్టుబడుల ఆకర్షణ కేంద్రమని, రాజదాని అంటే సంపద సృష్టించే కేంద్రమని, రాజదాని అంటే ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే ప్రాంతమని గ్రహించకుండా రాష్ట్ర రాజదానిగా అమరావతి నిర్మాణం పూర్తయితే తెలుగుదేశం పార్టీకి,చంద్రబాబు మంచిపేరువస్తుందని, అదే జరిగితే జగన్ మోహన్ రెడ్డి రాజకీయ భవిషత్తు ఉండదనే కుట్రపూరితమైన ఆలోచనతో జగన్ మోహన్ రెడ్డి గారు, వైస్సార్సీపీ నాయకులు నవ్యాంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుండి నేటి వరకు రాష్ట్రం పైన విషం కక్కుతూ రాష్ట్రానికీ రాజదాని లేకుండా చేశారు, నేడు మరోసారి అమరావతి పైన తప్పుడు ప్రచారం చేస్తూ రాజధానిని అడ్డుకోవాలని చూస్తున్నారనే విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ గ్రహించావలసిందిగా విన్నపం చేస్తున్నాను.తన ఐదేళ్ల పాలనలో రాజదాని నిర్మాణం చేయలేక పోయారు,రాష్ట్రానికీ జీవనాడి ఐన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయలేక పోయారు,రాష్ట్రానికీ పెట్టుబడులు తేలేకపోయారు,రాష్ట్రానికీ పరిశ్రమలు తెలేకపోయారు,సంపదసృష్టించలేక పోయారు.నెలసరి జీతాలు ఇవ్వాలంటే అప్పు, సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే అప్పు, చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించాలంటే అప్పు ఇలా అప్పులపైన అప్పులుచేసి రాష్ట్రాన్ని అప్పులకుగా మార్చిన జగన్ మోహన్ రెడ్డి మరియు వైస్సార్సీపీ నాయకులు నేడు కూటమి ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు గారిని విమర్శించటం సిగ్గుచేటు .రేషన్ వ్యాన్లు, చెత్త తరలింపు వ్యాన్లు,ప్రభుత్వ భవనాలకు వైస్సార్సీపీ జెండా రంగులువేయటానికి, వేసిన రంగులు చేరిపేయటానికి వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన జగన్ మోహన్ రెడ్డి పైన,వైస్సార్సీపీ నాయకులపైన న్యాయ విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, అదే సమయంలో ప్రజాధనం దుర్వినియోగానికి కారణమైన గత వైస్సార్సీపీ పెద్దలనుండి ఆ డబ్బును వశూలుచేయాలి.

దళితులపైన జరుగుతున్న దాడులు పై ప్రభుత్వ పాలకవర్గాలు స్పందించాలి

# లేనిపక్షంలో తిరుగుబాటు ఉద్యమం తప్పదు

-బహుజన సేన నేతలు



**కుప్పం 26,మే(రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక శాంతిపురంలో బహుజన సేన నేతలు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. వీరు మాట్లాడుతూ..ఈ మధ్యకాలంలో దేశంలో మతం పేరుతో జరిగినటువంటి ఉగ్రవాద చర్యలను యావత్ భారతదేశం మొత్తం కూడా ముక్తకంఠంతో ఖండించింది అయితే భారతదేశ అంతర్గతంలో జరుగుతున్నటువంటి కుల ఉగ్రవాదం( దళితులపై దాడులు)పైన ఎవ్వరు కూడా నోరు మెదపకపోవడం శోచనీయం. సాక్షాత్తు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం లో దళితులను గ్రామం నుండి బహిష్కరిస్తే స్పందించని ఉప ముఖ్యమంత్రి, అలాగే తిరుపతి జిల్లా కేంద్రంలో మోహన్ బాబుకు సంబంధించిన శ్రీ విద్యానికేతన్ కళాశాలలో దళిత విద్యార్థి అయిన జేమ్స్ పై అదే కళాశాలకు చెందినటువంటి యశ్వంత్ నాయుడు అనే విద్యార్థి తన అనుచరులు రౌడీ షీటర్ లతో కలిసి దాడి చేసి ముఖంపై మూత్రం పోసి దారుణంగా చంపేసే ప్రయత్నం చేసినా కూడా తిరుపతి పాలకవర్గాల కు కనబడలేదా, అయ్యా మోహన్ బాబు గారు మీ చెవులకు వినపడలేదా విష్ణు గారు మీ కళ్ళుకు కనబడలేదా దీనిపైన మోహన్ బాబు గారి కుటుంబం కళాశాల యాజమాన్యం తప్పకుండా స్పందించాలి. అలాగే ఆకనంబట్టు సర్పంచి దళితు డైన మనీని కులం పేరుతో దూషించిన తెదేపా కార్యకర్త జై ప్రకాష్ నాయుడు పైన తక్షణమే విచారణ జరిపి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, బాధితునికి న్యాయం చేయాలి, దళిత హెూం మంత్రి అని పేరుకే తప్ప ఏనాడు దళితుల పైన దాడులు జరుగుతున్న కూడా స్పందించిన పాపను పోలేదు. గత ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సెల్ పోలీస్టేషన్లో ప్రత్యేక డిఎస్పి లను రాష్ట్రవ్యాప్తంగా 98 రద్దు చేసింది, దీనిపైన కూడా ఆలోచన చేసి రిపోస్టింగ్ నియమించాలని లేనిపక్షంలో త్వరలోనే బహుజనసేన ఆధ్వర్యంలో కలిసొచ్చే ప్రజా సంఘాలను మరియు దాడులకు గురైనటువంటి బాధితులను కూడా కలుపుకొని ప్రభుత్వ పాలకవర్గాలపైన మేము తిరుగుబాటు చేయడానికి వెనకాడబోమని హెచ్చరిస్తున్నాం.
ఈ కార్యక్రమంలో బహుజన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పం శివకుమార్ శాంతిపురం మండల అధ్యక్షులు తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ

**- విష్ణు చరణ్ రెడ్డి.( జాయింట్ కలెక్టర్).**



**నంద్యాల జిల్లా మే 26 ( రిపబ్లిక్ న్యూస్):-**
నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్, విష్ణు చరణ్ రెడ్డి. వారి చేతుల మీదుగా కే. ప్రణవి స్పోకెన్ ఫీలింగ్ అనే పుస్తకాన్ని రాయడం జరిగింది. ఈరోజు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ చేశారు.కే.ప్రణవి డిగ్రీ ఫైనల్ ఇయర్ లో చిన్న వయసులో అలాగే సెల్ ఫోన్ మాయలో పడకుండా ఈ పుస్తకం రాయడం చాలా సంతోషించ విషయమని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ రెడ్డి పుస్తకము రాసిన ప్రణవి ని అభినందించారు. కాలేజీలో చదివే వయసులో పుస్తకం రాయాలని ఆలోచన తెలివితేటలు ఉండడముతో ప్రణవికి అభినందనలు తెలియజేశారు. మంచి చదువులు చదివి ఉన్నత స్థానంలో మన దేశానికీ, మన రాష్ట్రానికి, మీ ఊరు కి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని, తెలియజేసారు. అంతేకాకుండా ఇంత చిన్న వయసు లో పుస్తకాన్ని రాయడం అమ్మాయి మేధస్సు చాలా విలువైనది. అని ప్రణవి ని. అభినందించారు. ప్రణవిని కొనియాడాగా ప్రణవి తల్లి కే అరుణ డిప్యూటీ తాసిల్దార్ కొత్త పల్లె మండలం, తండ్రి రాంభూపాల్ వీరు అమ్మాయి చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నందుకు వారిని కొనియాడారు. తల్లిదండ్రులను కూడా కలెక్టర్, ప్రశంసించారు.

ఇలా మా అమ్మాయి ఇంకా ఉన్నత చదువులు చదివి, మంచి పేరు ప్రక్యతలు తేవాలని కోరుకుంటున్నాను అని చెప్పడం జరిగింది.

# యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## సచివాలయాల సిబ్బంది ద్వారా యోగ పట్ల ఉత్సాహం, అవగాహన కల్పించండి

### నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, మే, 26 , రిపబ్లిక్ న్యూస్:-**
యోగాసనాల ద్వారా మంచి ఆరోగ్యం చేకూరుతుందని... యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్రపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి యోగ యోగ పై అవగాహన కల్పించడంతోపాటు ప్రతి ఒక్కరిని యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది వారి కుటుంబ సభ్యులందరూ నమోదు కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి శ్రామికులు, కార్మికులు, విద్యార్థులు ఉపాధ్యాయులందరూ యోగాంధ్రా కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఇప్పటి వరకు మాస్టర్ ట్రైనర్లు 130 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరి ద్వారా ప్రతి మండలంలో 200 మందికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శిక్షణ పొందే వ్యక్తులందరూ యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ నమోదు కావాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న ఐదు పర్యాటక ప్రదేశాల్లో కూడా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని... ఈ నెల 31వ తేదీన శ్రీశైలం ఆలయ ప్రాంగణంలో 1000 మందిచే యోగ ఆసనాలు చేయించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే జూన్ 7వ తేదీన మహానందిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేందుకు అధికారుల సిద్ధం అవ్వాలని కలెక్టర్ తెలిపారు. నంద్యాల పట్టణంలో జూన్ 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమంలో చిన్నారులు, యువతను కూడా భాగస్వామ్యం చేసేందుకు యోగాకు సంబంధించి పలు పోటీ కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఎ పిడి, డిప్యూటీ సిఈఓలను ఆదేశించారు. యోగ ట్రైనర్స్ ద్వారా శిక్షణను ఇప్పించేందుకు ఆయుష్మాన్ శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపండి

## సర్వే ప్రక్రియను పూర్తి చేయండి -పిజిఆర్ఎస్ కు 246 దరఖాస్తులు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల ప్రతినిధి, మే 26, రిపబ్లిక్ న్యూస్:-**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీకరించిన ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. రీఓపెన్ అయిన 48 దరఖాస్తులను పరిశీలించి జాగ్రత్తగా నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న 1374 ఫిర్యాదులకు సంబంధించిన ఆడిట్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి ఇంకా 42.83 శాతం పెండింగ్లో ఉన్న డేటాను త్వరితగతిన సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 12,724 పెండింగ్ ఉందని, సిటిజెన్ ఈకేవైసి 2,23,024 మందికి పెండింగ్ లో ఉన్నాయన్నారు. చిల్డ్రన్ విథౌట్ ఆధార్ 6,554, హౌసింగ్ ఇమేజ్ జియో కోఆర్డినేట్ కు సంబంధించి 622 పెండింగులో ఉన్నాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు**

పాణ్యం మండలానికి చెందిన మేకల అడవి రాముడు చెంచు కాలనీలోని చెంచులకు ప్రభుత్వం సామాజిక అటవీ హక్కుల క్రింద ఒక్కొకరికి 3.50 ఎకరాల చొప్పున 14 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, వర్షాల వల్ల గ్రామంలో ఉండే కాలువ తెగిపోయి పంట పొలాల్లోకి వర్షపు నీరు వస్తున్నాయని కాలువను మరమ్మత్తు చేయించాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

బండి ఆత్మకూరు మండలం ఈర్నిపాడు గ్రామానికి చెందిన సిద్దం రెడ్డి శివారెడ్డి తనకు 165 సర్వే నెంబరులో తనకున్న భూమిని ఆన్లైన్ లో నమోదు చేయించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు.

జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామానికి చెందిన గ్రామస్థులు వారి కాలనీలలో 25 మంది నివాసం ఉంటున్నామని, మా కాలనీలో వీధి దీపాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, మా వీధిలో వీధిదీపాలు ఏర్పాటు చేయించగలరని కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 246 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# నిరుద్యోగ యువత జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందండి

## జూన్ 5వ తేదీన బనగానపల్లిలో కెజిఆర్ డిగ్రీ కళాశాల జాబ్ మేళా -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి, మే, 26, రిపబ్లిక్ న్యూస్ :-**
ఉపాధి అవకాశాల కోసం యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు కోసం యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని తద్వారా ఎంతో మంది యువత ఉపాధి పొందడం జరిగిందన్నారు. ఇంకా భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతకు కల్పించడం జరుగుతుందన్నారు. జూన్ నెల 5వ తేదీన బనగానపల్లి నియోజకవర్గంలో కెజిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు 15 ప్రైవేటు కంపెనీల యూనిచార్మ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్స్టుమెంట్స్, డైకిన్, క్వేస్ కార్ప్ , అన్నపూర్ణ ఫైనాన్స్ లిమిటెడ్, మెడ్ ప్లస్, ఆర్బిఎస్ ట్రాన్స్మిషన్, జొమాటో, దొడ్ల డైరీ, అమిటి మార్కెటింగ్, ఆల్ డిక్సన్ టెక్నాలజీ, హెటిరో, యాక్సిస్ బ్యాంక్, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, అమెజాన్ కు చెందిన ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ (మెకానికల్), బి/డి/ఎం ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరములకు సంబంధించి 8688651650, 9705998056 నెంబర్లకు లేదా **naipunyam.ap.gov.in** సంప్రదించాలన్నారు.

# వివాహం సందర్భంగా సేవా విరాళం

**- స్ఫూర్తి దాయకమైన ఆత్మకూరు సుదర్శనం శెట్టి సేవా దృక్పథం.**

**- నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు లక్ష రూపాయల విరాళం.**



ఆత్మకూరు సుదర్శనం శెట్టిని సత్కరిస్తున్న డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ సహదేవుడు, అధ్యక్షులు నిజాముద్దీన్ ,లయన్స్ క్లబ్ సభ్యులు.

**నంద్యాల మే 26( రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి తన మనవడి వివాహ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఆత్మకూరు సుదర్శనం శెట్టి, రుక్మిణమ్మ దంపతుల మనవడు మిథున్ శ్రీ వాత్సవ్, సింధూష ల వివాహం సందర్భంగా సేవా కార్యక్రమాల కోసం లక్ష రూపాయల చెక్కు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ లకు నూతన దంపతుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 1970లో ప్రారంభించినప్పుడు సభ్యుడిగా చేరిన ఆత్మకూరు సుదర్శనం శెట్టి 55 సంవత్సరాలుగా లయన్స్ సేవా సంస్థలో సభ్యునిగా కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలకు సహకారం అందించారని, తన మనవడి వివాహ సందర్భంగా చూపిన సేవా దృక్పథం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ తరపున ఆత్మకూర్ సుదర్శనం శెట్టిని శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సుదర్శనం శెట్టి సతీమణి రుక్మిణి, కుటుంబ సభ్యులు చంద్రమోహన్,నిర్మల,రవి కుమార్, మాధవి,రజత్ భార్గవ, ప్రతీక్ష ,లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, ఆడిటర్ వంక దారి గోపాల కృష్ణ మూర్తి, రవి ప్రకాష్, శ్రీకాంత్, కసెట్టి వేణుమాధవ్ ,చంద్రమోహన్,బాబురావు, సోమేశుల నాగరాజు, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## ఐగాట్ కోర్సులను పూర్తి చేయండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, మే, 26, రిపబ్లిక్ న్యూస్ :-**
ముందస్తు నైరుతి రుతుపవనాల ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం అధిక వర్షాలు, ఐగాట్ కోర్సు పూర్తి పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ తీగలు జారిపోవడం, మట్టి మిద్దెలు కూలిపోవడం వల్ల ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉన్నాయని పరిశుభ్రం చేసేందుకు ఈఓఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, పారిశుద్ధ్య సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహిస్తామని సిబ్బంది అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఈఓ, డిపిఓ, డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐగాట్ కర్మయోగి యాప్ లో అందిస్తున్న వివిధ కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ మిషన్ కర్మయోగి ద్వారా ప్రభుత్వ సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించడం, నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్ లో చాలా రకాల కోర్సులను అందించడం జరుగుతోందని అందులో 3 తప్పనిసరి కోర్సులను ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తీర్ణత సాధించాలని తద్వారా సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com